
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666



సంపుటి : 24 | సంచిక : 59 | ది.30-4-2025 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఏం చేస్తారో మీ ఇష్టం..

# భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని మోదీ..!



న్యూఢిల్లీ, **ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ముగ్గురు సైన్యాధిపతులు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాత, ప్రతీకారం తీర్చుకోవడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మన ప్రతీకారం ఎలా ఉండాలి..? దాని లక్ష్యాలు ఎలా ఉండాలి..? దాని సమయం ఎలా ఉండాలి వంటి కార్యాచరణ నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ సాయుధ దళాలకు ఇస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. భారత సాయుధ దళాల వృత్తిపరమైన సామర్థ్యాలపై ప్రధాని మోదీ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ పద్ధతి, లక్ష్యం, సమయాన్ని నిర్ణయించే అధికారం సైన్యానికి ఇచ్చారు. సైన్యం సామర్థ్యాలపై ప్రధానమంత్రి పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి బలమైన ప్రతిస్పందన ఇవ్వాలనే భారతదేశం దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. సమావేశంలో, త్రివిధ దళాధిపతులు వారి కార్యాచరణ అంచనాలు, కార్యాచరణ ప్రణాళికలను ప్రధాని మోదీకి వివరించారు. ప్రధానమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం సైన్యానికి ఒక ముందస్తు అనుమతిగా, ప్రతీకారం తీర్చుకునే స్వేచ్ఛగా భావిస్తున్నారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి తర్వాత దేశవ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబికింది. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్యాచరణలోకి వచ్చింది. భారతదేశ ఆత్మపై దాడి చేసేవారు నాశనం అవుతారని ప్రధాని మోదీ అన్నారు. దీని తరువాత, దేశం మొత్తం ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్నవారిపై కఠినమైన చర్య కోసం ఎదురు చూస్తోంది. ఇంతలో మంగళవారం సాయంత్రం ప్రధానమంత్రి నివాసంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, సీడీఎస్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాల అధిపతులు కూడా పాల్గొన్నారు. ఉగ్రవాదానికి తగిన సమాధానం ఇవ్వడం మన దృఢ జాతీయ సంకల్పం అని ఈ సమావేశంలో ప్రధానమంత్రి స్పష్టమైన మాటలలో ఆదేశించారు. భారత సాయుధ దళాల వృత్తిపరమైన సామర్థ్యాలపై ప్రధానమంత్రి పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. దీంతో పాటు, మన ప్రతీకార పద్ధతి, దాని లక్ష్యాలు ఏమిటి, దాని సమయం ఏమిటో గురించి కార్యాచరణ నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ సైనిక దళాలకు ఉందని ఆయన అన్నారు. ఈ ఉగ్రవాద దాడి ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో గుర్తు తెలియని ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది అమాయక పౌరులను, ఎక్కువగా పర్యాటకులను దారుణంగా చంపారు. ఈ దాడి ఇటీవలి సంవత్సరాలలో పౌరులపై జరిగిన అత్యంత క్రూరమైన దాడిగా

- 7లో

# ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదు

- దేశానికి మతసామరస్యం ఎంతో అవసరం
- దేశంలో మత కల్లోలాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
- ఉగ్రదాడి లో మృతిచెందిన జనసేన క్రియాశీలక సభ్యులు మధుసూధన్ కుటుంబానికి పార్టీ తరపున రూ. 50లక్షల ఆర్థిక సహాయం.
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్




**మంగళగిరి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదని, దేశానికి మతసామరస్యం ఎంతో అవసరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతక ముందు పెహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన జనసేనపార్టీ క్రియాశీలక కార్యకర్త మధుసూధన్ చిత్రపటానికి పార్టీ నేతలు పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... తెహల్గాం తీవ్రవాదుల కాల్పుల్లో చనిపోయిన 26 మందిలో జనసేన క్రియాశీలక కార్యకర్త మేడిశెట్టి మధుసూదన్ కూడా ఒకరన్నారు. కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదుల తూటాలు పేలితే దాని ప్రకంపనలు మాత్రం భారతదేశం అంతా పాకిందన్నారు. ఉగ్రవాదులు షికారుకు వచ్చినట్లు వచ్చి 26మందిని వేటాడి క్రూరంగా చంపేసి వెళ్లిపోయారని, మధుసూదన్ తలలో 40 బుల్లెట్లు దింపారంటే ఉగ్రవాదులు ఎంత దారుణంగా, క్రూరంగా వ్యవహరించారో అర్థమవుతుందన్నారు. ఉగ్రవాదులపై కనికరం అవసరం లేదని, వారిని తీసివేయాలన్నారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన 26 మందిలో ఒకే ఒక్క ముస్లిం ఉన్నాడన్నారు. ఉగ్రవాదులు టార్గెట్ చేసి హిందువులను కాల్చివేశారని, హిందువుగా పుట్టడం వారు చేసుకున్న పాపమా? అని ప్రశ్నించారు. దేశానికి సహనం ఎక్కువైందని, అతిసహనం కూడా మంచిది కాదన్నారు. ఎందుకు మౌనంగా ఉండాలని... సమాజంపై ప్రతి ఒక్కరూ నిరంతర పహారా కలిగి బాధ్యతగా ఉండాలన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కోవడం ఎంతో ధైర్యంతో కూడుకున్న పని అని అన్నారు. మన ఆలోచన విధానం జాతీయవాదం అని, దేశంలో

- 7లో

# రూ.6,60,000 కోట్ల క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ

- గత సంవత్సరం కంటే 22 శాతం అధికంగా రుణ ప్రణాళిక
- రాష్ట్రానికి రూ.వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు వస్తున్నాయి
- అండగా నిలవాలని బ్యాంకర్లకు సూచన
- ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు చేయూతనివ్వాలి : ముఖ్యమంత్రి






**అమరావతి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** వచ్చే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని... ఓవైపు స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే... మరోవైపు 2029 కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలని, 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని మంగళవారం సచివాలయంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి, 2025-26 లక్ష్యాలను నిర్దేశించారు. నూరు శాతం లక్ష్యాలను అధిగమించి దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు ముఖ్యమంత్రి బ్యాంకర్లను అభినందించారు. సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 'ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు.

**ఆర్థిక మద్దతుకే ఎస్ఎల్‌బీసీ సమావేశాలు:** తాను ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా తరచూ ఎస్ఎల్‌బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం... రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని... కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని... ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగ ఆధారిత రాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయరంగానికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

**బ్యాంకుల సహకారంతోనే పురోగతి :** డిమాండ్‌కు తగ్గట్టుగా ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈలు, అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా పేదరికం నిర్మూలించేలా జీరోపావర్టీ-పీ4 అమలు చేసి అసమానతలు తొలిగించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టికి, మౌలిక సదుపాయాల కల్పనకు పీపీపీ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధి మా విధానం :** విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అలాగే అమరావతి భవిష్యత్ అవకాశాలకు వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, మత్స్యకారులు మధ్యవర్తుల ప్రమేయంతో నష్టపోతున్నారని... వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని దీనికి బ్యాంకర్ల మద్దతు అవసరమన్నారు.

**అన్నివర్గాలకు విరివిగా రుణాలు :** ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న ముఖ్యమంత్రి ఆశయం మేరకు క్రెడిట్ ప్లాన్ అమలు చేస్తున్నామని... ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ముఖ్యమంత్రికి బ్యాంకర్ల తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఎడ్యుకేషన్, హౌసింగ్ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.

**లక్ష్యాన్ని మించి క్రెడిట్ ప్లాన్ అమలు :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు లక్ష్యం పెట్టుకోగా, లక్ష్యాన్ని అధిగమించి రూ.6,83,672 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. ఇది లక్ష్యంలో 127 శాతం వృద్ధి. ఇందులో ప్రయారిటీ సెక్టార్‌కు రూ.4,14,824 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్‌కు రూ.2,68,848 కోట్లు అందించాయి.

**వ్యవసాయరంగం :** గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వరకు చూస్తే క్రెడిట్ ప్లాన్ రూ.2,64,000 కోట్లు లక్ష్యం కాగా, అంతకు మించి రూ.3,07,089 కోట్లు బ్యాంకులు అందించాయి. ఇది లక్ష్యంలో 116 శాతం వృద్ధి. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు అందించాయి.

**ఎంఎస్ఎంఈలు :** అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఎంఎస్ఎంఈ రంగాలకు ఈసారి భారీఎత్తున్న క్రెడిట్ ప్లాన్ అమలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం మొత్తం రూ.87,000 కోట్ల లక్ష్యానికి గాను... రూ.95,620 కోట్లు ఇచ్చాయి.




శ్లో॥ కళ్యాణాద్భుత గాత్రాయ కామితార్థ ప్రదాయినే। శ్రీ మద్వేంకటనాథాయ శ్రీనివాసాయ మంగళమ్ ॥

శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి మందిరము
శ్రీనివాసరావు వీధి, సీతారామపురం, విజయవాడ-2

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి అనగా ది. 02-05-2025 శుక్రవారం
శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి మందిర తృతీయ వార్షికోత్సవ కార్యక్రమములు
నిర్వహించుటకు శ్రీ స్వామి వారి అనుజ్ఞ అయినది.

కార్యక్రమములు
ది. 02-05-2025 శుక్రవారం
ఉదయం 6 గం॥లకు గురు ప్రార్థన, ఆలయ ప్రదక్షిణ, విష్వక్సేనపూజ, పుణ్యాహవాచన, పంచగవ్య ప్రాసన, అఖండ దీపారాధన, స్వామి వార్లకు పంచామృతాలతో అభిషేకం, విశేషార్చన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ.


మధ్యాహ్నం 11 గం॥ల నుండి
అభిజిత్ లగ్నమందు పద్మావతీ సమేత
శ్రీ శ్రీనివాసుల కళ్యాణం జరుపబడును.

అనంతరం యజమానులకు మహదాశీర్వచనం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ. పై కార్యక్రమములన్నియు
మందిర ప్రధానార్చకులు : శ్రీ వేణుగోపాల కృష్ణమాచార్యులు గారి పర్యవేక్షణలో
వైఖానస ఆగమోక్తముగా జరుపబడును.
కావున భక్తులందరూ విచ్చేసి పై కార్యక్రమములన్నింటి యందు పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.
శ్రీ స్వామి వారి సేవలో
ఊటుకూరి రామకృష్ణారావు శ్రీమతి కన్యాకుమారి సెల్ : 9848151606
శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి మందిర ట్రస్టు
విజయవాడ
రి.జి.నెం. 27124/2022


# హైకోర్టును ఆశ్రయించిన ముగ్గురు ఐపీఎస్‌లు



**హైదరాబాద్,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** పలువురు ఐపీఎస్‌లు.. తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. భూదాన్ భూముల వ్యవహారంలో కొద్ది రోజుల క్రితం హైకోర్టు సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. 26 మంది ఆఫీసర్లకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని సింగిల్ బెంచ్ తీర్పునిచ్చింది. ఈ నెల 24న సింగిల్ బెంచ్ జస్టిస్ భాస్కర్‌రెడ్డి తీర్పు వెల్లడించారు. సింగిల్ బెంచ్ తీర్పుపై ముగ్గురు ఐపీఎస్‌లు అప్పీల్ చేశారు. మహేష్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్యా మిశ్రా అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా భూదాన్ భూముల కబ్జా, అక్రమాలపై దర్యాప్తు చేసి నిజాలు నిగ్గు తేల్చడానికి సీబీఐ విచారణ జరిపించాలని హైకోర్టు నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనికి సన్న ద్ధంగా ఉన్నారా? లేరా? అనే దానిపై వైఖరిని తెలియజేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారంతా కీలక స్థానాల్లోని ఉన్నతాధికారులని, వారిపై ఆరోపణలు కూడా అంతే తీవ్రంగా ఉన్నాయని వ్యాఖ్యాని ంచింది. తీర్పు వెలువడే వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181, 182, 194, 195లోని భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని అధికారులకు స్పష్టం చేసింది. తమ ముందున్న పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అధికారాన్ని రాజ్యాంగం కల్పించిందని, ఆ మేరకు ఆర్టికల్ 226ను వినియోగించుకుని ఈ ఆదేశాలు ఇస్తున్నామని తేల్చిచెప్పింది. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు ఆ భూములను విక్రయించడం, బదిలీ చేయడం సహా ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ప్రతివాదులకు స్పష్టంచేసింది. అదీగాక, ఆరోపణల తీవ్రత దృష్ట్యా పిటిషన్ ఉపసంహరించుకునే అవకాశాన్ని పిటిషనర్‌కు ఇవ్వడం లేదని పేర్కొంది. ఒకవేళ పిటిషనర్ ఉపసంహరించుకోవాలని భావించినా అనుమతించవద్దని రిజిస్ట్రీని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో భూ కబ్జాలపై ఫిబ్రవరి 16న, మార్చి 8న అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటూ అంబర్‌పేట్‌కు చెందిన బిర్లా మహేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీనియర్ ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై నకిలీ రికార్డులు సృష్టించి కోట్లాది రూపాయల విలువైన భూమిని కాజేసే చర్యలు చేపట్టారన్నారు. ఇప్పటికే కొందరు అనధికారికంగా భూములను బదిలీ కూడా చేయించుకున్నారని చెప్పారు. 26 మంది ఉన్నతాధికారులు భూకబ్జాలో ఉన్నందున ఈ అంశంపై సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం గత గురువారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్ వాదనలు వినిపిస్తూ.. 'భూదాన్ భూములపై బినామీల పేరిట రిజిస్ట్రేషన్, భూ కబ్జా, మనీలాండరింగ్‌పై విచారణ జరిపించాలని మహేశ్ పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించలేదు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు, వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ కుంభకోణంలో ఉన్నారు.


## పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునదేమనగా, నా క్లయింట్ విజయవాడ అర్బన్, వన్‌టౌన్, గులాబ్‌వీధి, సెకండ్‌ఫ్లోర్, డోరు నెం.9-64-13 కాపురస్తులైన విజయరాజ్ జైన్ గారి భార్య సంగీత జైన్ గారి పేరిట రిజిష్టరు కాబడిన తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, నెం.5476/1995రుగా రిజిస్ట్రీ కాబడిన సేల్‌డీడ్ ఒరిజినల్ దస్తావేజుతో పాటు ఇతర కాగితాలు గల సంచిని తీసుకొని ది.22-04-2025వ తేదీన వన్‌టౌన్ నుండి గాంధీనగర్‌కు సిటీబస్‌లో వచ్చుచుండగా మార్గమధ్యంలో జారీపడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతాలలో ఎక్కడ వెతికిననూ కనపడలేదు. కావున ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా కనపడిన యెడల ఈతేదీ నుండి వారంరోజులలోపుగా నాకుగానీ, నా క్లయింటుకుగానీ తెలుపగలరు. మరియు సదరు దస్తావేజును ఉపయోగించి ఎవరైననూ ఎట్టి అన్యాక్రాంతములు చేసినచో నా క్లయింటు చట్టప్రకారం తీసుకొను యావత్తు చర్యలకు బాధ్యత వహించగలరు. అంతేగానీ సదరు దస్తావేజును నా క్లయింటు ఎవరికి తాకట్టు పెట్టుటగానీ, ఏ విధమైన అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి ఉండలేదని తెలియజేయుటమైనది.

ఇట్లు
దొడ్ల లక్ష్మణరావు, అడ్వకేట్ & నోటరీ,
డో.నెం.21-10/1-125/ఎఫ్, 2వ లైన్, టీచర్స్ కాలనీ,
ముత్యాలంపాడు, విజయవాడ-520011.
సెల్: 94403 26897

## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, పాతరాజరాజేశ్వరిపేట, కె.సుబ్బరాజు రోడ్డు, డోరు నెం.19-8-26 కాపురస్తురాలు మహ్మద్ మజార్ గారి భార్య మహ్మద్ హసీనా అను నాకు సంబంధించిన విజయవాడలో జారీచేసిన పాస్‌పోర్టు నెం. ఎస్6245406 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్ ఇంటిలో ఉంచివుండగా, 2024వ సంవత్సరములో వచ్చిన బుడమేరు వరదలలో కొట్టుకుపోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 8367500828


## ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు..

- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్.

- 8లో

## ఆదర్శ మోడరన్ బి జె ఆర్ నగర్ ఏర్పాటుకు తొలి అడుగు

- తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని బి జె ఆర్ నగర్ ను ఆదర్శ మోడరన్ బిజెఆర్ నగర్ గా తీర్చిదిద్దేందుకు తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సారధ్యంలో తొలి అడుగు పడింది వర్షం నీళ్లు నిలవకుండా అంటూ రోగాలు ప్రబలకుం డా సంపూర్ణ ఆరోగ్యం లక్ష్యంగా సాంకేతికంగా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీకారం చుట్టడం జరిగింది మండుటెండలో శాసనసభ్యులు డ్రైనేజీ పరిశుభ్రత అంటే వేస్ట్ తీసి ఒడ్డును వేయాలని చేసి చూపించారు. ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి చిన్న రాట్నాలు, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి , ఆర్ ఐ సుజాత గ్రామపంచాయతీ ఈవో డి స్వాతి, రెవె న్యూ మరియు సచివాలయం సిబ్బంది కూటమి సభ్యులు పాల్గొన్నారు

## కుడుపూడి చిట్టబ్బాయికి ఘన నివాళి



**అమలాపురం,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** అమలాపురం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పార్టీ ఉమ్మడి మాజీ జిల్లా అధ్యక్షులు దివంగత కుడుపూడి చిట్టబ్బాయి 4వ వర్ధంతి కార్యక్రమం అమలాపురం హైస్కూల్ సెంటర్ వద్ద నిర్వహించారు. అనంతరం గడియార స్తంభం సెంటర్ లో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయన కుటుంబ సభ్యులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైసీపీ పార్టీ అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి అన్ని వర్గాల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి చిట్టబ్బాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు, వైసీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, రెడ్డి సత్య నాగేంద్ర మణి, చిట్టబ్బాయి కుమారుడు భరత్ భూషణ్ ,కోడలు శైలజ, వైసీపీ నాయకులు పీకే రావు, కుడిపూడి భాగ్యలక్ష్మి, నల్ల విష్ణు,ఒంటెద్దు వెంకన్న నాయుడు, మోటూరి సత్యం కాపు,కుంచె రమణారావు,ఇళ్ల శేషారావు,పందిరి శ్రీహరి,గుత్తుల చిరంజీవి, కేతా భాను తేజ, కర్రి రాఘవులు, గుత్తుల రాజు,మట్టపర్తి మీరా సాహెబ్ శెట్టి, విత్తనాల శేఖర్, వాసంశెట్టి పెదబాబు, కాండ్రేకుల గోపి, మట్టపర్తి సత్యమోహన్,రాయుడు షణ్ముఖ,చింత రామకృష్ణ, జక్కంపూడి కిరణ్ ,కోడూరి దుర్గా ప్ర సాద్,పందిరి సుబ్బరాజు,పుట్రేవు చందు,పోలమూరి ప్రవీణ,నూలు రమేష్, కోరుమిల్లి అనంత్, విత్తనాల మూర్తి,కముజు రమణ, దొమ్మేటి జయరాం, దాసరి అరుణ డేవిడ్, సాల్మన్ రాజు, కౌన్సిలర్లు జెడ్పిటీసీలు, ఎంపీటీసీలు మండల అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద తుమ్మిడి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం....




**కృత్తివెన్ను,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం, పెదతుమ్మిడి గ్రామంలో పంచాయతీ ఆఫీసు దగ్గర లో అంబేద్కర్ కూడలి వద్ద బిజెపి నాయకులు మురాల వెంకటేశ్వరరావు మరియు గుమ్మడి రాజు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈరోజున బంటుమిల్లి మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు జల్లూరి కిరణ్ గుప్తా చేతుల మీదగా ప్రారంభం చేయడం జరిగినది ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పెదతుమ్మిడి లో మురాల వెంకటేశ్వరరావు గారు చలివేంద్రం ఏర్పాటు చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో హర్షనీయం అని పలువురు గ్రామస్తులు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మురాల వెంకటేశ్వర రావు , గుమ్మడి రాజు , కరెంటు రాజు, ఏకుల బాలాజీ , మరియు కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## నాట్య కళా పీఠంలో ప్రపంచ నాట్య దినోత్సవవేడుకలు..



**అవనిగడ్డ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్య కళా పీఠంలో మంగళవారం ప్రపంచ నాట్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళా పీఠం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు పర్యవేక్షణలో నాట్య ప్రదర్శన నిర్వహించారు. తొలుత కళాపీఠం లో కొలువైన శ్రీ నటరాజస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నాట్య నీరాజనాలు అందించారు.అనంతరం ఎం.పీ.ఏ రెండవ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలోనాట్యాచార్య డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులును డాక్టర్ చింతా రవి బాలకృష్ణ సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాట్యాచార్య ఏలేశ్వరపు వెంకటేశ్వర్లు, డాక్టర్ వేదాంతం వెంకటదుర్గాభవాని, పసుమర్తి హరినాథ శాస్త్రి, గ్రంథాలయ పాలకులు వై.వి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నలుగురు ముద్దాయిల అరెస్టు



**కాకినాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కాకినాడ సినిమా రోడ్డు స్టేట్ బ్యాంకు చెందిన మీసాల గౌతం అనే యువకుని హత్య చేసిన సంఘటనలో నలుగురు ముద్దాయిలను కాకినాడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మనీష్ దేవరాజ్ పాటిల్ మంగళవారం తన కార్యాలయంలో ఈ కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మనీష్ దేవరాజ్ పాటిల్ మాట్లాడుతూ 28 ఏళ్ల మీసాల గౌతమ్ నెల రోజుల నుంచి తను ప్రేమించిన అమ్మాయి ఇంటి వద్ద రేచర్ల పేటలో ఉంటూ అక్కడ నుంచి తన ఆటోలో రొయ్యల కంపెనీలో పని చేసే వారిని ప్రతిరోజు విధులకు తీసుకెళ్లి తీసుకువస్తుంటారన్నారు. శనివారం ఉదయం ఏడు గంటల సమయంలో గౌతం తన ఆటో దగ్గరికి వెళ్తుండగా ప్రకాష్ కిల్లీ కొట్టు దగ్గరకు వెళ్లేసరికి అతని స్నేహితులైన యాదాల దుర్గాప్రసాద్, యాదాల నవీన్ కుమార్, మహమ్మద్ సందాని, షేక్ ఇమ్రాన్లు గౌతమ్ను ఆపి మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని అడిగితే గౌతం తన వద్ద డబ్బులు లేవని చెప్పార న్నారు. దీంతో వారు గౌతమ్తో గొడవపడి అతనిని చంపాలనే ఉద్దేశంతో ఆ నలుగురు పక్కనే ఉన్న కాంక్రీట్ సిమెంట్ రాళ్లతో లం. కొడకా అని గౌతమ్ తల పైన ముఖం పైన బలంగా కొట్టగా గౌతమ్ రక్తపు గాయా లతో అక్కడే పడిపోయారని చెప్పారు. గౌతం ప్రేమించిన అమ్మాయి, ఆమె తల్లి వచ్చి వెంటనే చికిత్స నిమిత్తం ఆటోలో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా గౌతం చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం సమయంలో చనిపోయారన్నారు. ఈ విషయంపై మృతుడు చెల్లెలు దేవు గాయత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకినాడ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఈ సందర్భంగా ఈ నలుగురు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలించగా మంగళవారం మధ్యాహ్నం సమయంలో కాకినాడ సామర్ల కోట రోడ్డులో గల కోటిపల్లి రైల్వే బ్రిడ్జి దగ్గర్లో వీరు ఉన్నారని సమాచారం వచ్చిందన్నారు. దాంతో యాదాల దుర్గాప్రసాద్, యాదాల నవీన్ కుమార్, మహమ్మద్ సందాని, షేక్ ఇమ్రాన్లను అరెస్టు చేసామని చెప్పారు. వీరు అంతా స్నేహితులని కేవలం మద్యం డబ్బుల కోసమే గౌతమ్ను చంపారని కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. ఈ సమావేశంలో టూటౌన్ సీఐ ఎం అప్పలనాయుడు, ఎస్సై వి కిషోర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచి వేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఈరోజు టి జె పి యస్ కళాశాల యాజమాన్యం వారి ఆధ్వర్యంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వరశాస్త్రి తెలియచేశారు.ఈ ర్యాలీ లో పాల్గొన్న సెక్రటరీ %డ% కరస్పాండంట్ కె వి బ్రహ్మం మాట్లాడుతూ పర్యాటక ప్రాంతంలో ఆనందంగా గడుపుతున్న అమాయక ప్రజలను అమానుషం గా కాల్చి చంపిన కరడు కట్టిన ఉగ్రవాదులను కఠినంగా శిక్ష పడాలని,ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారికి కూడా ఇక ముందు ఇలాంటి చర్యలు పాల్పడకుండా మన దేశ ప్రభుత్వం గట్టిగా బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. అనేక మతాలు, కులాలు, భాషలు, జాతులు, ఆచారాలు, సంస్కృతులు ఉన్నటువంటి లౌకిక దేశం మన భారతదేశమని, అన్నదమ్ములు లాగా ఉన్నటువంటి మమ్మల్ని విడదీయటం ఎవ్వరివల్ల కాదని చెప్పారు. కళాశాల నుండి స్వామి ధియేటర్ సర్కిల్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి శాంతి కలగాలని మౌనం పాటించారు. కార్యక్రమం లో పి జి ప్రిన్సిపల్ డాక్టర్ యస్ అనితా దేవి, వైస్ ప్రిన్సిపల్ శ్రీ. భాను మురళీధర్, గుంటూరు జిల్లా యన్ యస్ యస్ నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, కళాశాల యన్ సి సి అధికారి మేజర్ పి కుమార్ రాజా, కళాశాల ఇంటర్, డిగ్రీ, పి జి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, యన్ యస్ యస్, యన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు.




# పుస్తకాల పఠనంతోనే ఉన్నత స్థానం - కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** 1962 సంవత్సర సీనియర్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, కైట్ విద్యాసంస్థల గౌరవాధ్యక్షులు యం గోపాలకృష్ణ కర్మయోగి అనే పుస్తకాన్ని రచించి మంగళవారం జేఎన్టి యుకెలో కర్మయోగి అనే పేరుతో పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షాన్ మోహన్, కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు, మేజర్ జనరల్ ప్రసాద్, ప్రొఫెసర్ మురళీకృష్ణ, కైట్ కాలేజ్ చైర్మన్ పోతుల విశ్వం, కైట్ డైరెక్టర్ ఐశ్వర్యలు ఈ పుస్తకావిష్కరణలో పాల్గొని పుస్తకాలు చదవడం వల్ల జీవితంలో ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థులకు తెలియజేశారు. అలాగే మాజీ ఐఏఎస్ అధికారి ఎం గోపాలకృష్ణ కాకినాడ ప్రాంతంలో గోదావరి ఎరువులు కర్మాగారాన్ని నిర్మించడానికి ఆయన కీలకపాత్ర వహించారని వక్తలు కొనియాడారు. మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు మురళీకృష్ణతో ఉన్న అనుబంధాన్ని విద్యార్థులకు తెలిపారు. ప్రొఫెసర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సృజనా శక్తిని పెంపొందించుకోవడానికి పుస్తకాలు చదవడం వల్ల ఎంతో దోహదం చేస్తాయని ప్రతివారు జీవితంలో ఐఎఎస్, ఐపీఎస్ గ్రూప్ వివిధ శాఖలో పరీక్షలు రాయాలంటే ప్రతి పుస్తకం భవిష్యత్తును సూచిస్తుందని విద్యార్థులకు తెలిపారు, కైట్ విద్యా సంస్థల చైర్మన్ విశ్వం మాట్లాడుతూ తనకు చిన్నతనం నుండి మురళికృష్ణ గారితో చాలా దగ్గర పరిచయాలు ఉన్నాయని తన ఎదుగుదలకు ఆయన ఒక కారణమని అందుకే తమ కైట్ విద్యా సంస్థలకు ఆయన్ని గౌరవాధ్యక్షులుగా నియమించానని చెప్పారు. మురళీకృష్ణ మాట్లాడుతూ తాను ఈ పుస్తకాన్ని తన జీవితంలో జరిగిన సంఘటనను మధురానుభూతిని పొందుపరిచారని ఈ పుస్తకం చదవడం వల్ల ఇప్పటి విద్యార్థులు తల్లిదండ్రులను ఏ విధంగా గౌరవించాలి సమాజంలో అందరి వద్ద గౌరవం పొందాలంటే ఏ విధంగా ప్రవర్తించాలి అన్ని కలగలిపి ఉంటాయని ఎవరన్నా తనలాంటి వాళ్ళు పుస్తకం రచిస్తే తప్పక ప్రతి ఒక్కరూ చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం మురళీకృష్ణ ఆయన సతీమణి సుజాతలను సన్మానించి జ్ఞాపకలను అందజేశారు ల. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కైట్ విద్యార్థులు, గోదావరి ఎరువుల కర్మాగారం విశ్రాంతి ఉద్యోగులు, వివిధ రాజకీయ నాయకులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన స్వర్ణకుమారి కి ఆర్థిక సాయం

**మైలవరం,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** పవర్ లిఫ్టింగ్ లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కొల్లూరు స్వర్ణకుమారి కి దాతల సహకారంతో స్థానిక మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ ఆర్థిక సాయం అందజేశారు.ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం దాత వి.వి.శ్రీనివాసరావు( శ్రీనివాస ట్రేడర్స్ ప్రొప్రైటర్)తో కలిసి స్వర్ణకుమారి ని సన్మానించారు.అనంతరం ఆమెకు రూ. 5000 లు విలువగల బ్యాంక్ చెక్ ను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంకుంట ముక్కల గ్రామానికి చెందిన కొల్లూరు స్వర్ణకుమారి రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ లో జూనియర్ విభాగం లో ప్రథమ స్థానం, సీనియర్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.దీంతో కోయ సుధ స్వర్ణకుమారి ని అభినందించి భవిష్యత్తు లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు రమాదేవి, వంగపల్లి చైతన్య,యమ్.శంకరరావు,నాగ సిద్దార్ధ ట్రస్ట్ సభ్యులు షేక్ షహేద,కృష్ణ కుమారి,సురేష్, రేష్మ విద్యార్థులు పాల్గొన్నారు.




## రాజమౌళి ని పరామర్శించిన విప్ యార్లగడ్డ



**గన్నవరం,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** సోదరి భర్త మరణంతో విషాదంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి, అడుసుమిల్లి రాజమౌళిని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పరామర్శించారు. రాజమౌళి బావ ఆలపాటి వెంకటేశ్వర్లు అనారోగ్యం తో ఈనెల 18న తుదిశ్వాస విడిచారు. వెంకటేశ్వర్లు పెద్దకర్మ, వైకుంఠ సమారాధన కార్యక్రమం ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామంలో సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరు కావలసిన యార్లగడ్డ సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్లో మంత్రులతో సమీక్షలో పాల్గొనడంతో సమయ భావం వల్ల రాలేకపోయారు. సోమవారం రాత్రి రాజమౌళి నివాసానికి వచ్చిన ఆయన వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజమౌళిని, కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ల హనోక్, గ్రామ టిడిపి అధ్యక్షులు అట్లూరి రామ్ కిరణ్, కార్యదర్శి దారం విజయ్, టిడిపి నాయకులు వడ్లమూడి సుబ్బారావు, షేక్ బాజీ షరీఫ్, మల్లికార్జున్, మున్నా రామకృష్ణ, సింహాచలం, బొప్పన భాస్కరరావు, దినేష్, ఆలూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం





**మంగళగిరి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** మంగళగిరి మండలం లోని చినకాకాని, పెదవడ్లపూడి గ్రామాలలో ఎస్ ఎం ఎ ఎం వ్యవసాయ యాంత్రీకరణ పథకం లో భాగంగా రైతులకు వ్యవసాయ పనిముట్లు 50% రాయితీపై అందజేయటం జరిగింది. మంగళవారం ముంగళగిరి మండలంలో చిన్న కాకాని, పెద్దవడ్లపూడి గ్రామాలలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రూ? ఏడు లక్షల సబ్సిడీ వర్తించే పరికరములను అందజేసారు. వేసవి కాలంలో అపరాల సాగుకు 50% రాయితీలో విత్తనాలు, పచ్చిరొట్ట పైర్ల విత్తనాలు అందిస్తామని తెలియజేసారు . ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారిణి శైలజారాణి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి గా మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ , రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ తోట పార్థ సారధి హాజరయ్యారు. గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య', మాదల రమేష్ బాబు,అన్నె-చంద్రశేఖర్, పట్రా శ్రీనివాసరావు, బోయపాటి రమేష్,గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## "మహతి కవి భూషణ" ముక్కా సత్యనారాయణ కు ఘన సన్మానం..



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు కు చెందిన ఉపాధ్యాయ రచయిత ముక్కా సత్యనారాయణను మరో బిరుదు పురస్కారం వరించింది. సోమవారం నాడు సాయంత్రం హైదరాబాద్ రవీంద్రభారతిలో పద్మశ్రీ ఆచార్య కొనకలూరి ఇనాక్, జానపద కళల మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, స్వర్ణనంది గ్రహీత సాదనాల వెంకటస్వామి నాయుడు చేతుల మీదుగా సత్యనారాయణను మహతి కవి భూషణ బిరుదుతో ఘనంగా సన్మానించారు. మహతి సాహితీ కవిసంగమం వారి ఐదవ వార్షికోత్సవ సందర్భంగా వివిధ ప్రక్రియలో తొమ్మిది వేల పైగా రచనలు చేసిన సత్యనారాయణను దుశ్శాలువాతో సత్కరించి , జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు అడిగొప్పుల సదయ్య అధ్వర్యంలో పొర్ల వేణుగోపాలరావు, వైరాగ్యం ప్రభాకర్ , గీతా శైలజ, డి ఎస్ వి మహాలక్ష్మి, విటిఆర్ మోహనరావు, చంద్రమౌళి, యనమండ్ర వరలక్ష్మి తదితరులు అభినందించారు. మొత్తం పన్నెండు పుస్తకాలు ఈ కార్యక్రమంలో ఆవిష్కరణ చేయబడగా నలుగురు రచయితలు తమ పుస్తకానికి ముందు మాట రాసిన ముక్కా సత్యనారాయణను ప్రత్యేకంగా సన్మానించారు. విజయవాడ రూరల్ ఎంఈఓ అజ్మీర్ సూరిబాబు, డి పి ఆర్ టి యు నాయకులు వేగినేటి వెంకటరమణ, రామ్మూర్తి మాస్టారు లు సత్యనారాయణకు అభినందనలు తెలిపారు.

## కాకినాడ జిజిహెచ్ సూపరింటెండెంట్ గా డాక్టర్ పాండు రంగ విఠల్




**కాకినాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ (పూర్తి అదనపు బాధ్యతలు) గా బాధ్యతలు చేపట్టిన డా.ఎం.పాండురంగ విఠల్ మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## వ్యవసాయ క్షేత్రాల నుంచి వాహనాలు రహదారి ఎక్కేందుకు వీలుగా రోడ్డు నిర్మించండి



**కోడూరు, ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కోడూరు-అవనిగడ్డ ప్రధాన రహదారి పైకి వ్యవసాయ క్షేత్రాల నుంచి వచ్చు వాహనాలు ఎక్కేందుకు వీలుగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుచున్నారు. జయపురం- కొత్తపాలెం గ్రామాల మధ్య వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేందుకు మూడు చోట్ల మట్టి డొంకలు ఉన్నాయి. మట్టి డొంకల కన్నా ప్రధాన రహదారి మేరకగా ఉండటంతో వాహనాలు రోడ్డు పైకి ఎక్కే ప్రదేశంలో రహదారి పాడవుతుంది. కావున రోడ్డు భద్రత, వాహనదారుల ఇబ్బందులను, కాంట్రాక్టర్ దృష్టిలో ఉంచుకొని మట్టి డొంకల వద్ద వాహనాలు ఎక్కేందుకు వీలుగా రోడ్డు ఎర్జి సాగుడుగా నిర్మించాలని వాహన దారులు కోరుచున్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి

- ఉగ్రదాడిని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలి
- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్




**విజయవాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడి అనేది ఒక బాధాకరం ఘటన అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ విజయవాడలో తన కార్యాలయం నుండి ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం యూనియన్ టెరిటరీలో భాగం అయ్యి ఉండి, సర్వెలెన్స్ ఫెయిల్యూర్ సెంట్రల్ గవర్నమెంట్ ది మరియు పోలీస్ కూడా సెంట్రల్ గవర్నమెంట్ చేతుల్లో ఉంటుందన్నారు. ఈ ఘటన జరగక ముందు స్థానికంగా ఉన్న బీజేపీ నేత ఇంట్లో పెళ్లి కార్యక్రమాల్లో పోలీస్ యంత్రాంగం ఉందని, దాడి జరుగుతున్న చాలా సేపటికీ కూడా భద్రత బలగాలు అక్కడికి రాకపోవడంతోనే మరణాలు ఎక్కువగా సంభవించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫెయిల్యూర్ మీద ఫెయిల్యూర్ తోనే ఈ ఘటన జరిగిందన్నారు. టెరరిజంకి మతం లేదన్నారు. నేడు జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అవగాహన లేకుండా విమర్శలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు? బీజేపీ పార్టీ స్క్రిప్ట్ నే పవన్ కళ్యాణ్ చదువుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ను విమర్శించేముందు మిగతా నాలుగు వేళ్లు కూడా, బీజేపీకే చూపిస్తున్నాయన్న విషయం పవన్ కళ్యాణ్ గుర్తు పెట్టుకోవాలన్నారు. ఒక పేరు చెప్తే పాకిస్థాన్ కి లాగులు తడుస్తాయ్ అంటే ఆ పేరు భారత దేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీనే అని అన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఈనాటి తరం కొన్ని పార్టీలకు, నాయకులకు దేశ చరిత్ర మీద అవగాహన లేకపోవడం దురదృష్టకరమన్నారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాష్ట్ర డిప్యూటీ సీఎం అని, అతను చరిత్రను తెలుసుకొని మాట్లాడాలి కానీ, ఎవరినో మెప్పించడానికి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేయొద్దనీ హితవు పలికారు.

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో మోదీ "121 వ మన్ కీ బాత్" వీక్షించిన బిజెపి శ్రేణులు





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ):** ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న మన భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ 121 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ లో గల గచ్చిబౌలి డివిజన్ బీజేపీ పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ నాయకులు,బూత్ కమిటి సభ్యులు కార్యకర్తలు తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి వీక్షించారు.అనంతరం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించారు.పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఉగ్ర దాడి వెనుక ఉన్నవారికి కఠిన శిక్ష తప్పదని ఆయన స్పష్టం చేశారు.ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోందని పేర్కొన్నారు.ఉగ్రవాదంపై పోరాటంలో 140 కోట్ల భారతీయుల బలం మనకు ఉందని,ఈ పోరులో అందరూ కలిసి పోరాడాలని ఆయన పిలుపు ఇచ్చారు.ప్రపంచం మొత్తం మనవైపే ఉందని,ఈ దాడి మన సంస్కృతి,విలువలు మరియు మానవత్వం పై కూడా దాడి చేసినట్లు,భారతీయులుగా మనం ఎప్పటికీ శాంతియుత జీవితం కోరుకుంటామని,కానీ ఇలాంటి ఘటనలు మన ఉద్దేశ్యాన్ని మరింత బలపరచుతాయన్నారు.ఇలాంటి ఘటనలు మన దేశంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరింత బలమైన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ఈ దాడులను అంతర్జాతీయంగా ఖండించిన ఆయన,ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలను ఉగ్రవాదంపై పోరాటం కోసం మన ప్రస్థానం తో చేరాలని పిలుపునిచ్చారు.ఉగ్రవాదాన్ని అరికట్టడంలో మరింత సమర్థవంతంగా మారేలా ప్రేరేపిస్తుందని,భారతదేశం ఈ సంక్షోభానికి ప్రతిస్పందించడంలో ఆత్మవిశ్వాసం కలిగిన ఒక సమర్థ దేశంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ సీనియర్ నాయకులు వసంత కుమార్ యాదవ్,నరసింహ రావు,వరలక్ష్మి ధీరజ్,రంజిత్ పూరి,శ్రీకాంత్ రెడ్డి,బబ్లు సింగ్, గోపాల్,బూత్ కమిటి సభ్యులు,డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు,కార్యకర్తలు స్థానిక నేతలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి కూతురుకు సింగరేణి సిఎండి అభినందనలు

- ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 440 మార్కులకుగాను 437 సాధించిన రెంక వైష్ణవి
- సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కే.5 గనిలో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వైష్ణవి తండ్రి చంద్రమౌళి.
- హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో వైష్ణవి ని ఆమె తల్లిదండ్రులను సత్కరించిన బలరాం నాయక్.
- నీట్ ఎంట్రన్స్ లోనూ మంచి ర్యాంకు సాధించి డాక్టర్ గా మంచి పేరు తెచ్చుకోవాలన్న బలరాం నాయక్.



**హైదరాబాద్, ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన సింగరేణి ఉద్యోగి కూతురు రెంక వైష్ణవి ని సంస్థ సీ.ఎం.డి. బలరాం నాయక్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో వైష్ణవి సత్తాచాటింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు ఏకంగా 437 సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థానం, ఉమ్మడి ఆదిలాబాద్ టాపర్ గా నిలిచింది. సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా ఆర్.కే.5 భూగర్భగనిలో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రెంక చంద్రమౌళి కూతురు వైష్ణవి. విషయం తెలుసుకున్న సింగరేణి సిఎండి బలరాం నాయక్ వైష్ణవిని ఆమె తల్లిదండ్రులను హైదరాబాద్ కార్యాలయంకు ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. 440 మార్కులకు 437 సాధించడం చాలా గర్వకారణమని శుభాకాంక్షలు తెలియజేశారు తల్లిదండ్రులను అభినందించారు. సింగరేణి పిల్లలు వివిధ రంగాల్లో సత్తా చాటుతుండడం సంతోషకరమన్నారు. ఇంటర్ సెకండ్ ఇయర్ లోనూ టాపర్ గా నిలిచి నీట్ లో మంచి ర్యాంకు సాధించి టాప్ కాలేజీలో మెడిసిన్ పూర్తిచేసి మంచి వైద్యురాలుగా గుర్తింపు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో ఎంతో కాంపిటీషన్ ఉన్న నీట్ %ఆ% ఐఐటీ లో సింగరేణి పిల్లలు పెద్ద సంఖ్యలో సీట్లు సాధించాలన్నారు. ఇప్పటికే రామగుండం మెడికల్ కాలేజీకి ఆర్థిక సహకారం అందించడం ద్వారా అందులో ఏడు సీట్లు సింగరేణి పిల్లలకు ప్రత్యేక కోటగా పొందటం జరిగిందని బలరాం నాయక్ గుర్తు చేశారు. ఆ అవకాశాన్ని మరింత సద్వినియోపరుచుకొని ఎక్కువమంది సింగరేణి ఉద్యోగుల పిల్లలు మెడిసిన్ సీట్లు సాధించి భవిష్యత్తులో మంచి వైద్యులుగా అటు సమాజానికి ఇటు సింగరేణికి సేవలందించాలని కోరారు.

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మృతి

### నివాళులార్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల, ఏప్రిల్, 29:(వార్తా ప్రభ):** జగిత్యాల మార్కెట్ మాజీ చైర్మన్, తక్కళ్లపెల్లి మాజీ సర్పంచ్ దశరథ రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తక్కళ్లపెల్లి వెళ్లి పార్థివా దేహాన్ని సందర్శించి నివాళులార్పించారు.జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపెల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ దశరథ రెడ్డి గుండెపోటుతో మరణించగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. జీవన్ రెడ్డి వెంట నాయకులు గాజంగి నందయ్య, ముస్కు దామోదర్ రెడ్డి, ధర రమేష్ బాబు, జున్ను రాజేందర్,చందా రాధాకిషన్, అంకతి గంగాధర్, గోంటి మొగిలి, గోల్ల తిరుపతి, నారాయణ రెడ్డి, ప్రభాకర్,నర్సింహా రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులున్నారు.

# డివిజన్ లోని డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించండి

### -అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ లో గల గోపినగర్ దర్గా,చర్చి బస్తీలలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జలమండలి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సీసీ రోడ్డు మరియు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్వయంగా సమస్యలను ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి,ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో కలిసి స్థానికవాసులతో రచ్చబండ వేదికగా మమేకమై వారి ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించిన కార్పొరేటర్.ఆయా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...గోపినగర్,నెహ్రూనగర్ లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సూచించారు.డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికిగాను వెంటనే కొత్త పైపులైన్ ఏర్పాటు పనులు మొదలు పెట్టాలని సూచించారు. త్రాగు నీరు,మురుగు నీటి సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.సీసీ రోడ్డు మంజూరు కాగ అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తి చేసిన వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదా గౌడ్,దస్తగిరి,రవి, గఫుర్,అశోక్, రజాక్,ఖాజా,నాని,బాలస్వామి, చోటు,చంద్రమౌళి, ప్రవీణ్, ఎజాజ్, జగదీశ్,రాంచందర్,మహిళలు నిరూప,లక్ష్మి,కవిత, గౌసియా బేగం,స్వరూప రాణి, ఎల్లమ్మ,స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక వాడలు

- ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసేలా యువతకు ప్రోత్సాహం
- "మొబిలిటీ వ్యాలీ పార్క్" భూమి పూజలో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, :ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** తెలంగాణను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయనున్నట్లురాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. వీటిల్లో ఎంఎస్ఎంఈ పరిశ్రమలను ఏర్పాటు చేసేలా తెలంగాణ యువతను ప్రోత్సహిస్తామన్నారు. రూ.44.3 కోట్లతో టీజీఐఐసీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం ఎనకతల గ్రామంలో అభివృద్ధి చేయనున్న "మొబిలిటీ వ్యాలీ పార్క్" కు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 862 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పార్క్ ద్వారా దాదాపు పదివేల మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని, వాటిని మరింత బలోపేతం చేసేందుకే ప్రత్యేక పాలసీ తెచ్చామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పారిశ్రామికవేత్తలు ముందుకొస్తుంటే, కావాలనే కొంత మంది పనిగట్టుకొని మా ప్రభుత్వంపై దుష్ప్రచారం



చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రగతికి అడ్డంకిగా మారే ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలోస్పీకర్ ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎంఎల్ఏలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, టీజీఐఐసీ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకై మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ఇటీవల సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చాలెంజ్ మార్షల్ ఆర్ట్స్ నాన్ స్టాప్ స్పీడ్ పంచెస్ పోటీలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభతో మెడల్స్ సాధించిన క్రీడాకారులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడాకారులను మెడల్స్ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆత్మ రక్షణకు మాత్రమే యుద్ధకళలను ప్రదర్శించినట్లయితే విద్య సంపూర్ణంగా పూర్తి చేయగలమని, అదేవిధంగా గురువుల పట్ల కూడా అంతే వినయంగా ఉండాలన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళ చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బుడోకాయ్ వ్యవస్థాపకుడు కామేశ్వరరావు కట్టా తేజశ్రీ, దాసరి అక్షయ్, ధీరజ్ రతన్ రెడ్డి, కుశలవ, ఝాన్సీ, ప్రవీణ్ నాయక్, ప్రేమ్ కుమార్, చాలా హరీ రామ్ చంద్ర శేఖర్, అంకుష్, వందన, సోహన్ వీర్, అనీల్, ప్రణీత్ రెడ్డి, కేశిరెడ్డి, వేదాన్ష్, నాగ సాయి, దేవ్ చరణ్, విశాల్, హరినాన్షి, త్రివేద్, దుర్గ, క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# దేశంతో 'కంట్రీ'మమేకం...తీవ్రవాదానికి వ్యతిరేకం...

- ఉగ్రదాడుల్ని ఖండించిన కంట్రీ క్లబ్
- శాంతి సామరస్యాల్ని కోరుతూ పీస్ వాక్
- గౌండ్ జీరో నుంచి గ్లోబల్ యూనిటీ వరకూ మా నిబద్ధత ప్రపంచశాంతి కోసమేనన్న రాజీవ్ రెడ్డి






**హైదరాబాద్, ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** దేశాన్ని, ప్రపంచాన్ని ఓ కుదుపు కుదిపిన కాశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో, కంట్రీ క్లబ్ హాస్పిటాలిటీ అండ్ హాలిడేస్ లిమిటెడ్ (సిసిహెచ్ఎల్) 'గ్లోబల్ యూనిటీ ఎగైనెస్ట్ టెర్రరిజమ్ ' పేరిట వినూత్న రీతిలో సందేశాత్మక కార్యక్రమాన్ని నిర్వహించింది. నగరంలోని బేగంపేటలో ని కంట్రీ క్లబ్ ప్రాంగణంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మోడల్స్ వెలిగే కొవ్వొత్తులు చేత పట్టుకొని, శాంతి సామరస్యాన్ని ప్రోత్సహించే నినాదాలు ముద్రించిన ప్రత్యేక వస్త్రధారణలో మౌనంగా 'షార్ట్ పీస్ వాక్' చేశారు. ఈ నడక ఐక్యత, సహనం హింసలకు వ్యతిరేకంగా స్థిర సంకల్పాన్ని ప్రతిబింబించిన ఈ కొవ్వొత్తుల ప్రదర్శన, శాంతి నడకలో క్లబ్ సభ్యులు సైతం పాల్గొని శాంతి ఐక్యత సందేశం చాటారు. "శాంతి అంటే యుద్ధం లేకపోవడం కాదు మానవత్వం ఉండడం" "హింసను తిరస్కరిద్దాం...శాంతిని ఆహ్వానిద్దాం.. నిజంగా మానవత్వం పరిఢవిల్లనిద్ధాం". అంటూ ఆంగ్లంలో రాసిన నినాదాలను తమ దుస్తులపై ప్రదర్శించడం ఆకట్టుకుంది.ఈ సందర్భంగా కంట్రీ క్లబ్ సిఎండి వై.రాజీవ్‌రెడ్డి మాట్లాడుతూ "ఉగ్రవాదానికి సరిహద్దులు తెలియవు, దానిని ఎదుర్కోవాలనే మన సంకల్పం కూడా అలాగే విస్తరించాలి. అన్ని రకాల ఉగ్రవాదాన్ని ఖండించడంలో 20లక్షల మంది సభ్యులతో కూడిన మా కంట్రీ క్లబ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్, వ్లాదిమిర్ పుతిన్ వంటి ప్రపంచ నాయకులకు సంఘీభావం తెలుపుతోంది" అంటూ ప్రకటించారు.. గతంలో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రవాద దాడులను ఖండిస్తూ కూడా నటుడు సునీల్ దత్ తో కలిసి నిర్వహించిన 'గ్రౌండ్ జీరో' నిర్వహించామని, అలాంటి గత కార్యక్రమాలే తమకు ప్రేరణ అందిస్తున్నాయని అని ఆయన ఈ సందర్భంగా వివరించారు. శాంతి సామరస్యాల పట్ల తమ నిబద్ధతకు ప్రతీకగా లక్ష మంది సభ్యులు సంతకం చేసిన అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఆమోదించిన చారిత్రాత్మక 'ఫ్రెండ్‌షిప్ బ్యాండ్'ని కూడా ఆయన గుర్తుచేశారు. తీవ్రవాదం అనేది ప్రపంచ ముప్పుగా మారిన నేపథ్యంలో దీనిని ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సహకారం అవసరమని స్పష్టం చేశారు.



వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఫర్ బెటర్ లైఫ్ ఇంగ్లీష్ మస్ట్!!

- ఇంగ్లీష్ భాషపై పట్టు.... ఉద్యోగానికి తొలి మెట్టు
- సింగరేణిలో ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు
- ఆర్జీవన్ ఏరియా స్పోక్స్ పర్సన్ కిరణ్ బాబు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** ఫర్ బెటర్ లైఫ్ ఇంగ్లీష్ మస్ట్ అని సింగరేణి ఆర్జీవన్ ఏరియా స్పోక్స్ పర్సన్ కిరణ్ బాబు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని సెక్టార్2 సింగరేణి హై స్కూల్ లో 45 రోజుల ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారి కిరణ్ బాబు మాట్లాడుతూ...... ఇంగ్లీష్ భాషపై పట్టు.... ఉద్యోగానికి తొలి మెట్టు అని విద్యార్థులకు సూచించారు. ప్రపంచ దేశాలకు యునిక్ భాష అయినటువంటి ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యం సంపాదించగలిగినట్లయితే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని తెలిపారు. సింగరేణి అందిస్తున్న అద్భుత అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు స్వర్ణలత, ఉపాధ్యాయురాలు రేష్మ, కళ్యాణి, స్వప్న రాణి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

### గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న..

## మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,



**జవహర్ నగర్, ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మీ చెల్లి నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి దీవెనలు ప్రజలపై ఎల్లవేళలా ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జవహర్ నగర్ టిఆర్ఎస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, గౌడ సంఘం, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉదారత చాటుకున్న మంత్రి పొంగులేటి....

### బాలిక చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి....



**వరంగల్ ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్ లో భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి వేదిక వద్దకు చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్కడే ఒక వృద్ధురాలు కాగితం చేతిలో పట్టుకొని దీన స్థితి లో ఏదో అవసరం కోసం వేచి చూస్తున్నట్లుగా ఉండడాన్ని గమనించిన మంత్రి స్వయంగా వేదిక పై నుండి నిలబడి ఆ వృద్ధురాలిని వేదిక మీదకు ఆప్యాయం గా పిలిచి ఇక్కడికి ఎందుకు వచ్చావు అమ్మా.. అని సమస్యను గురించి ఆరా తీయగా.. ఆ వృద్ధురాలు బదులిస్తూ తన పేరు వేల్పుల ఊర్మిళ అని 41 వ డివిజన్ శంభునిపేటలో తన నివాసమని, తన మనవరాలు వేల్పుల లిటి ఇటీవల 4 వ తరగతి పూర్తి చేసుకుని సెయింట్ గాబ్రియల్ పాఠశాలలో 5 వ తరగతి లో ప్రవేశానికి పరీక్ష రాసి సీటు సాధించడం జరిగిందని, కానీ లిటి తల్లిదండ్రులు మనస్పర్థల వల్ల వేరు గా ఉంటున్నారనీ, తన మనవరాలికి సీటు దక్కినప్పటికిని చదివించే స్తోమత తనకు లేదని మంత్రి వద్ద వాపోగా, వెంటనే స్పందించిన మంత్రి చదువుకోవడానికి అయ్యే వ్యయాన్ని భరిస్తానని ప్రకటించి మంత్రి చూపిన ప్రోత్సాహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఎడిటోరియల్

## ఐక్యరాజ్యసమితిలో దాయాదిని ఉతికేసిన భారత్

పహల్గాం ఉగ్రదాడి అంశాన్ని ఐక్యరాజ్యసమితిలో లేవనెత్తిన భారత ప్రతినిధి.. ఈ సందర్భంగా పాక్ మంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యను ఉటంకించారు.చేయాల్సిన దుర్మార్గాల్ని చేసుకుంటూ పోవటం.. ఏమీ తెలియని నంగనాచి మాదిరి అంతర్జాతీయ వేదికల మీద మాట్లాడే తీరు దాయాది దేశానికి ఎక్కువే. నిత్యం విద్వేషాన్ని కక్కుతూ.. భారతదేశాన్ని ఏదో ఒక కష్టాన్ని తెచ్చి పెట్టటమే ఎజెండాగా కుట్ర పన్నే పాకిస్థాన్ కు సరైన రీతిలో షాకిచ్చింది భారత్. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ తమ దేశంలో హింసకు పాల్పడుతున్న పాక్ తీరును మరోసారి అంతర్జాతీయ వేదిక మీద భారత్ ఎండగట్టింది. పహల్గాం ఉగ్రదాడి అంశాన్ని ఐక్యరాజ్యసమితిలో లేవనెత్తిన భారత ప్రతినిధి.. ఈ సందర్భంగా పాక్ మంత్రి ఇటీవల చేసిన వ్యాఖ్యను ఉటంకించారు. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నామని పాక్ మంత్రే స్వయంగా వెల్లడించిన వైనాన్ని ప్రస్తావిస్తూ పాక్ మీద మండిపడిన భారత ప్రతినిధి.. ఇకపై ప్రపంచం కళ్లు మూసుకొని ఉండిపోదని హెచ్చరించింది. న్యూయార్క్ లో జరిగిన ఉగ్రవాద అనుబంధ నెట్ వర్క్ బాధితుల ప్రోగ్రాంలో ఐక్యరాజ్యసమితిలో భారత డిప్యూటీ శాశ్వత ప్రతినిధిగా వ్యవహరిస్తున్న యోజన పటేల్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పాక్ తీరును తీవ్రంగా తప్పు పట్టారు.సీమాంతర ఉగ్రవాదానికి తాము బాధితులమని.. ఉగ్ర చర్యలతో బాధితులమని పేర్కొన్న ఆమె.. 'ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నామని.. ఉగ్ర సంస్థలకు నిధులు సమీకరిస్తున్నట్లు ఇటీవల పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసీఫ్ చెప్పిన మాటల్ని యావత్ ప్రపంచం వింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నామని వారు బహిరంగంగా అంగీకరించినా ఎవరూ ఆశ్చర్యపోలేదు. పాక్ ఎలాంటి మోసపూరిత దేశమో దీన్ని బట్టి మరోసారి స్పష్టమైంది. ఆ దేశం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రపంచం ఇకపై కళ్లు మూసుకొని కూర్చోదు' అంటూ హెచ్చరించారు. భారత్ పై నిరాధార ఆరోపణలు చేయటానికి ఈ అంతర్జాతీయ వేదికను పాకిస్థాన్ దుర్వినియోగం చేస్తుందని ఆమె నిప్పులు చెరిగారు.

## కారులో వచ్చి మరీ దొంగతనాలు

**కాకినాడ, ఏప్రిల్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):** వేసవి కాలంలో పిల్లలకు సెలవులు కావడంతో చాలా మంది విహార యాత్రలకు వెళ్తుంటారు. లేదా చుట్టాల ఇళ్లకు వెళ్తుంటారు. సరిగ్గా ఇదే సమయం కోసం ఎదురు చూస్తారు.. పక్కా ప్లానింగ్‌తో రెక్కీ నిర్వహిస్తారు.. తాళం వేసిన ఇళ్లను గుర్తిస్తారు.. తాళాలు పగుల కొట్టడం, తాళం తీయకుండానే బోల్టులు విప్పడం, అంతా ఇంట్లో నిద్రిస్తున్న సమయంలోనే లోపలకు వెళ్లకుండానే కిటికీల గూండా గుట్టు చప్పుడు కాకుండా తలుపులు తీయడం లో సిద్ధ హస్తులు.. పని ముగించుకున్నాక వారు వేసుకొచ్చిన కారు ఎక్కడ పార్కింగ్ చేశారో అక్కడకు వెళ్లి దోచుకున్న నగలు, నగదుతో జారుకుంటారు.. ఇలా అనేక ఇళ్లకు కన్నం వేసి అంతరాష్ట్ర ముఠా ఒకటి అంబేడ్కర్ కోనసీమ జిల్లా పోలీసులకు చిక్కింది.. తెలుగు రాష్ట్రాల్లో 32 చోరీలు చేసిన అంతర్రాష్ట్ర దొంగలు ముఠాను కోనసీమ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు.. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా అమలాపురం పట్టణంలో 2023, 2024, 2025 సంవత్సరాల్లో చోరీలు చేసిన ముగ్గురు దొంగలను అమలాపురం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 40 లక్షల విలువైన సొత్తును రికవరీ చేశారు. అమలాపురం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ బి. కృష్ణారావు విలేకర్ల సమావేశంలో చోరీల చిట్టాను వివరించారు. వీరి నుంచి రూ.40 లక్షల విలువైన 400 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి వస్తువులు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో తాము దొంగిలించిన సొత్తును నగదుగా మార్చుతున్న సమయంలో అమలాపురం పట్టణ పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేశారు. జిల్లా ఏఎస్పీ ఏవీఆర్పీబీ ప్రసాద్, అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్కే ప్రసాద్, పట్టణ సీఐ పి. వీరబాబుతో కలిసి ఎస్పీ కృష్ణారావు ఈ చోరీల వివరాలను వెల్లడించారు.పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన జంగా వెంకట్రావు. అదే జిల్లా రాజుపాలెం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన దమ్ము సుధాకర్, గుంటూరు అర్బన్ జిల్లా శ్రీరామ నగర్‌కు చెందిన కాట్ల కిషోర్ బాబు ఓ ముఠాగా ఏర్పడ్డారు.. గత అయిదేళ్లుగా వీరు తెలుగు రాష్ట్రాల్లో అనేక చోరీలు చేసినట్లు పోలీసులు తెలిపారు. విలాస వంతమైన జీవితానికి అలవాటుపడ్డ వీరు ముగ్గురు కారులో తిరుగుతూ సమీపంలోని లాడ్జీల్లో దిగి ఆపై కారుపై రాత్రివేళల్లో బయలుదేరి దొంగతనాలు చేస్తుంటారని పోలీసులు తెలిపారు. పగటి పూట వీళ్లు టార్గెట్ చేసుకున్న ప్రాంతంలో రెక్కీ నిర్వహించి ఆపై కారులోనే తిరుగుతారు. లేదా సమీపంలో ఎక్కడైనా పార్కింగ్‌చేసి ఆపై నడుచుకుంటూ తిరిగి రెక్కీ నిర్వహించి టార్గెట్‌ను నిర్ణయించుకుంటారు. ఆపై అక్కడి నుంచి వెళ్లిపోయి తిరిగి కారులోనే తిరిగి వచ్చి సమీపంలోనే ఎక్కడైనా పార్కింగ్‌చేస్తారు. ఆపై తాళాలు గుట్టుచప్పుడు కాకుండా తీసి ఆపై దోచుకుని వారు వచ్చిన కారులోనే వెళ్లిపోతారు. తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడ, నల్గొండ తదితర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డ వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 17 చోరీలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 15 చోరీలకు పాల్పడ్డారు

## చెట్టు ప్రబోధం



వచ్చింది నీ కోసం
వదలొద్దు అవకాశం
జారివిడిచికున్నావా!
వెళ్లిపోవు కడు దూరం
నీ ఊపిరి సాహసం
అయితేనే ఘన విజయం
నీ తలుపు తట్టుతుంది
పాదాక్రాంతమవుతుంది
నీ హద్దే ఆకాశం

గొప్ప పనులు చేయరా!
చూపొద్దు పిరికితనం
మెరుపులాగ ఉండరా!
ఏదో ఒకటి చేయాలి
చరిత్ర తిరిగి రాయాలి
ఎవరెస్టు శిఖరంలా
మంచి చేసి మిగులాలి

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,9966414580

# రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నాం

-రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్



**మంగళగిరి: ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)**అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళగిరి మండలం బేతపూడి గ్రామంలోని రామాలయం సెంటర్ రావి చెట్టు వద్ద సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ రచ్చబండకు మంత్రి మనోహర్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. జనసేన ఇప్పుడు ప్రశ్నించే పార్టీగా మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించే స్థాయికి ఎదిగిందన్నారు. అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రైతులు చేసిన త్యాగాలే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు నాంది పలికాయని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అమరావతిని నిర్లక్ష్యం చేసి, మూడు రాజధానుల పేరిట రైతులను మోసం చేసిందని, దీంతో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబాటుకు గురైందని చెప్పారు. సీఆర్డీఏ పరిధిలోని 29 గ్రామాల్లో రోడ్లు, భవనాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి సమస్యను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములుగా చేసుకుంటామని స్పష్టం చేశారు. మే రెండో తేదీన అమరావతిలో జరుగబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఈ రచ్చబండలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఎర్రబాలెం, బేతపూడి, ఐనవోలు గ్రామాల ప్రజలు, కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వశాంతి కోసంబోడపాడు శ్రీ గంగానమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన

అమ్మారికి108 కలశాలతో ప్రత్యేక పూజ, ప్రధాన జాతర



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ మండలం నున్న శివారు బోడపాడులోని సమరసత శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవస్థానం తిరునాళ్ల మహోత్సవాలలో భాగంగా రెండో రోజైన మంగళవారం విశ్వశాంతి కోసం సామూహిక లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఈ పూజలో పాల్గొన్నవారికి ఆలయ కమిటీ నిర్వాహకులు పూజా సామగ్రిని ఉచితంగా అందజేశారు. తొలుత సమరసత శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ కార్యదర్శి విజయలక్ష్మీ, సభ్యులు తెనాలి లక్ష్మణరావు, పెయ్యల నాగరాజు, పెయ్యల గాంఅధీ, లేళ్ల రవి కృష్ణ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు వేణుగోపాలస్వామి, గురవయ్య, కార్యక్రమ బ్రహ్మ మేడూరి సాయి పవన్ కిశోర్ శర్మ పర్యవేక్షణలో లక్ష కుంకుమార్చన పూజ జరిగింది. ఈ పూజలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొనగా, జ్యోతిష్య పండిట్ డాక్టర్ మామిళ్లపల్లి ఫణికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి తిరుప్పావడ సేవ నిర్వహించగా, సాయంత్రం శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి, పార్వతి పరమేశ్వరుల ఎదుర్కోలు నిర్వహించారు. ఇదిలావుండగా, మూడు రోజుల తిరునాళ్ల మహోత్సవాలలో భాగంగా చివరి రోజైన 30న ప్రధాన జాతర మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆయల కమిటీ కార్యదర్శి విజయలక్ష్మీ తెలిపారు. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుంచి మహిళలు 108 బిందెలతో నీళ్లు తీసుకువచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. ముగింపు రోజున అన్నసంతర్పణ నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు.

# రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడాలనుకునే వారికి బుద్ది చెబుదాం

విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం నిలిపివేసి, రాష్ట్రాభివృద్ధితో పాటు పరిశ్రమలు రాకుండా చేసిన సైకో అండ్ బ్యాచ్ మరోసారి రాష్ట్ర రాజధాని నిర్మాణాన్ని అడ్డుకోవాలని, రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా కొత్త డ్రామాలు మొదలుపెట్టారు. ఇటీవల ప్రపంచ బ్యాంక్ కి మునిగిపోయే ప్రాంతానికి నిధులు ఇవ్వొద్దంటూ లేటర్ రాశారు. ఇలాంటి సైకో, దుర్మార్గులు, గజదొంగలకి బుద్ది చెప్పేలా అమరావతి రాజధాని పునర్మిర్మాణ పనుల శంకుస్థాపన కి విచ్చేయచున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి దేశ చరిత్రలో ఇప్పటి వరకు లేని విధంగా ఘన స్వాగతం చేబుదామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పిలుపునిచ్చారు.ఇబ్రహీంపట్నంలోని ఎమ్.వి.ఆర్ ఫంక్షన్ లో ఎన్డీయే కూటమి నాయకులతో మంగళవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, అయితాబత్తుల ఆనందరావుతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తోందన్నారు. పోలవరం, రాజధాని అమరావతి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, విశాఖ పరిశ్రమకు ఆర్థిక సాయం, రైల్వే జోన్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు పీఎం నరేంద్రమోడి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. అమరావతి అభివృద్ధి చెందితే, మైలవరం నియోజక వర్గానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఏపీకి ఎంతో మేలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీకి మైలవరం పెట్టనికోటన్నారు. నియోజక వర్గం నుంచి మోడి పర్యటనకు 25 వేల మంది తరలిరావడం ఖాయమని ఎంపీ తెలిపారు.నదికి అటువైపు అమరావతి వుంటే ఇటువైపు మైలవరం నియోజకవర్గం,రాజధాని అమరావతి వల్ల అత్యంత అభివృద్ధి చెందే నియోజకవర్గాల్లో మైలవరం నియోజకవర్గం ఒకటన్నారు. మూలపాడు సమీపంలోని చుట్టుపక్కల నాలుగు గ్రామాల్లో అమరావతి స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్శిటీ నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేశ మొత్తానికి ఇక్కడ నుంచే క్రీడాకారులు, కోచ్ లు, సపోర్ట్ స్టాఫ్, ఫిజియోథెరపిస్టులు తయారు అయ్యే విధంగా స్పోర్ట్స్ యూనివర్శిటీ వుండబోతుందన్నారు.

# తిరువనంతపురం కార్పొరేషన్ ని సందర్శించిన విజయవాడ కార్పొరేటర్లు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దక్షిణాది రాష్ట్రాలకు విజ్ఞాన యాత్రకు బయలుదేరిన విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేటర్ల బృందం, కేరళ రాజధాని తిరువనంతపురం లోని తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్లను, మంగళవారం ఉదయం సందర్శించారు. తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పీ.కే రాజు, విజయవాడ నగర డిప్యూటీ మేయర్ అవుతా శ్రీ శైలజ రెడ్డి, టూర్ కోఆర్డినేటర్ మరియు ఫ్లోర్కా లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిరువనంతపురం డిప్యూటీ మేయర్ పి.కె రాజు మాట్లాడుతూ తిరువనంతపురంలో 100 డివిజన్లు, 25 జోన్లు కలిగి ఉన్నదని, తిరువనంతపురం రాష్ట్ర రాజధాని కావడంతో వారికి వ్యర్థ పదార్థాల నిర్వహణకు పెద్ద స్థలం లేకపోవడంతో, ఉన్న చిన్న స్థలాలలోనే గత పదార్థాల నిర్వహణ చేస్తున్నారని తెలిపారు. 70 వ్యర్థాల నుండి ఎరుగును చేత తయారు చేసే ప్లాంట్లు 70 ప్రాంతాల్లో ఉన్నాయని, నగరంలో 64,430 మూడు లేయర్ ల బిన్లు 64, 430 కుటుంబాలకు పంపిణీ చేశారని, 87,000 కుటుంబాలు పైప్ కంపోస్ట్ పద్ధతి ద్వారా ఎరువును తయారు చేస్తున్నారని తెలిపారు. తదుపరి కార్పొరేటర్లు అందరినీ ఫీల్డ్ విసిట్లో వారు వ్యర్థాల నుండి తయారు చేస్తున్న ఎరువు పద్ధతిని చూపారు.

# అంగరంగ వైభవంగా నడివీధి గంగమ్మ జాతర ఉత్సవాలు

**నడివీధి గంగమ్మకు సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్న తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష దంపతులు.**



**తిరుపతి,ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి):** తిరుపతి 27వ డివిజన్ పరిధిలోని మల్లయ్య గుంట కట్ట నడివీధి గంగమ్మ తల్లి జాతర మూడవ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా జరిగే మల్లయ్య గుంటకట్ట నడివీధి గంగమ్మ జాతర ఆనవాయితీగా గ్రామ పెద్దలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియజేశారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష దంపతులు వైష్ణవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మునిశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తాతయ్య గుంట గంగమ్మ గుడి ఆవరణం నుండి మేళతాళాలతో సారె అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ప్రతి యేటా గంగ జాతర మూడో వారం ముందు జరిగే నడివీధి గంగమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు డాక్టర్ మునిశేఖర్, భరణి యాదవ్, తులసి యాదవ్, హేమంత్ కుమార్, చింతా రమేష్, మునిశేఖర్ రెడ్డి, భాష, సంధ్య, కృష్ణ, గజేంద్ర, శివ,బాలాజీ, గంగమ్మ భక్తులు పాల్గొన్నారు.

## ఇల్లు దగ్గం బాధితురాలికి మంత్రి నారా లోకేష్ రూ.15వేల ఆర్థిక సాయం

-స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సాయం అందజేయించిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి:ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి కొత్తపాలెంకు చెందిన షేక్ నన్నిబి ఇల్లు ఈ నెల 25వ తేదీన వంట చేస్తుండగా ప్రమాదవశాత్తూ మంటలు వ్యాపించి దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంటిలోని వస్తువులన్నీ కాలి బూడిదై బాధితురాలు కట్టు బట్టలతో ప్రాణాలను దక్కించుకుంది. స్థానిక నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్ మంగళవారం స్థానిక నాయకులను బాధితురాలు నన్నిబీ వద్దకు పంపించి రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందజేయించారు. అలాగే ప్రభుత్వం నుంచి నిత్యావసర వస్తువులను అందజేయించారు. ఈ సందర్భంగా మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ బాధితురాలికి కూటమి ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని, కొత్త ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, జనసేన పార్టీ అధ్యక్షులు నడపన దుర్గారావు, సీనియర్ నాయకులు మాదాల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యామినేని సుధాకర్, షేక్ అమీర్ బెగ్, షేక్ ఖాసీం, షేక్ షామిరుల్లా, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలి మృతి



**మంగళగిరి:ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)**మంగళగిరి మండలం రామచంద్రాపురం కు చెందిన శతాధిక వృద్ధురాలు ఆళ్ల కోటి రత్నమ్మ (104) సోమవారం రాత్రి మృతి చెందారు. ఆమె కుమారుడు ఆళ్ళ రంగారెడ్డి మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తగా పనిచేశారు. శతాధిక వృద్ధురాలు కోటి రత్నమ్మ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## జర్నలిస్టులకు ఘన సన్మానం.



**మంగళగిరి,ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)**ఇటీవల నూతనంగా పదవులు పొందిన మంగళగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు బ్రహ్మేశ్వరి మొబైల్స్ షాపు ప్రొప్రైటర్ ప్రగడ నవ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘన సన్మానం నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద గల ప్రెస్ క్లబ్ కు నవదుర్గ ప్రసాద్ తన మిత్ర బృందంతో విచ్చేసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళగిరి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బందెల దయాకర్, ఉపాధ్యక్షులు షేక్ సుభాని, కోశాధికారి బత్తుల సాంబశివరావు (సాంబ), గౌరవ సలహాదారులు ఎం సిరిబాబు, సహాయ కార్యదర్శి చదలవాడ సాయిచంద్, కార్యవర్గ సభ్యులు సిరందాసు భాస్కర్, వుద్దంటి రమేష్ లను శాలువా కప్పి పూల బొకే అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా నవ దుర్గా ప్రసాద్ మిత్ర బృంద సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా జర్నలిస్టులు నిత్యం విశేషమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. నూతనంగా పదవులు పొందిన మంగళగిరి ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అన్వర్ ఖాన్, బండారు సాంబశివరావు, బ్రహ్మేశ్వరి మొబైల్స్ షోరూం ప్రొప్రైటర్ ప్రగడ నవ దుర్గా ప్రసాద్ ఫ్రెండ్స్ సర్కిల్ కే రాజా, పి శ్రీనివాసరావు, కే వెంకటేష్, రాజేంద్ర, వసంత్, మస్తాన్ వలి, స్వామి, త్రినాద్, లోకేష్, భాస్కర్, శ్యామ్, పూర్ణచంద్రరావు, షేక్ బాషిర్, సురేష్, కిరణ్, దుర్గా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెట్టెం రఘురామ్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఏప్రియల్ 29 ( వార్తప్రభ)** కృష్ణ డిసిసిబి చైర్మన్ గా నియమితులైన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం శ రఘురామ్ కి వారి నివాసానికి వెళ్లి వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందజేసి శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు.

# ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవంలో భాగస్వాములవుదాం

**● అమరావతి అతి సమీపంలో మైలవరం నియోజకవర్గం ● మూలపాడు ప్రాంతంలో స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ● మోదీ పర్యటన సన్నాహక సమావేశంలో మంత్రి సవిత, ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యేలు ఆనందరావు, కృష్ణ ప్రసాద్**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభోత్సవానికి మే 2న విచ్చేయుచున్న ప్రధాని నరేంద్రమోడీ సభకు వేలాదిగా తరలివెళ్లి విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), అమలాపురం ఎమ్మెల్యే, పర్యటన ప్రత్యేక పరిశీలకుడు అయితాబత్తుల ఆనందరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ ఇబ్రహీంపట్నం ఎంవీఆర్ కల్యాణ మండపంలో ఎన్డీయే కూటమి కుటుంబ సభ్యులతో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ ప్రతిమకు మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రూ.లక్ష కోట్లతో అమరావతి రాజధాని పనులకు మే 2న ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుడుతున్నారన్నారు. రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధానికి ఘన స్వాగతం పలకాలని, మైలవరం నియోజకవర్గంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్నడూ లేనంతగా ఏపీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ అండదండలు అందిస్తున్నారని తెలిపారు. ఆంధ్రుల ఆత్మగౌరవం అమరావతి రాజధాని అని అన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర రాజధాని లేకుండా పోయిందన్నారు. అమరావతి ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా 34 వేల ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారని, వారి త్యాగం మరువలేనిదన్నారు. నాడు అమరావతి నిర్మాణానికి అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిన జగన్ తరువాత పనులను అడ్డుకున్నారని విమర్శించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడని ఆరోపించారు. ఆయన అసమర్థ పాలనతో విసిగిపోయిన ప్రజలు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర అభివృద్ధిని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ



రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తుందన్నారు. పోలవరం, రాజధాని అమరావతి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్, విశాఖ పరిశ్రమకు ఆర్థిక సాయం, రైల్వే జోన్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. అమరావతి అభివృద్ధి చెందితే మైలవరం నియోజకవర్గానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డబుల్ ఇంజన్ సర్కార్ లో ప్రధాని నరేంద్ర మోడీ అమరావతికి రూ.15 వేల కోట్లు గ్రాంటుగా ఇచ్చారని తెలిపారు. అలాగే అమరావతి నుంచి కొత్తగా రైల్వే లైన్ రాబోతుందన్నారు. అది ముఖ్యంగా పరిటాల ప్రాంతం నుంచి తెలంగాణ ప్రాంతంలో కలుస్తుందన్నారు. అమరావతికి ఒక రైల్వే స్టేషన్ వస్తే ఎన్టీఆర్ జిల్లాలో నాలుగు రైల్వేస్టేషన్లు వస్తున్నాయన్నారు. కృష్ణా నదికి ఒకవైపు అమరావతి ఉంటే మరోవైపు మైలవరం నియోజకవర్గం ఉందని, రాజధాని అమరావతి వల్ల అభివృద్ధి చెందే నియోజకవర్గాల్లో మైలవరం ఒకటన్నారు. మూలపాడు సమీపంలోని నాలుగు గ్రామాల్లో అమరావతి స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేశం మొత్తానికి ఇక్కడి నుంచే క్రీడాకారులు, కోచ్ లు, సపోర్టు స్టాఫ్, ఫిజియో థెరపిస్టులు తయారయ్యే విధంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఉండబోతుందన్నారు. అలాగే విజయవాడ, గుంటూరు కార్పొరేషన్లను కలిపి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రేటర్ అమరావతి చేయనున్నట్లు



తెలిపారు. అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతిని ముఖ్యమంత్రి చంద్రబాబు అకుంఠిత దీక్ష, పట్టుదలతో ఒక మహానగరంగా నిర్మించాలని ప్రయత్నిస్తున్నారు. ఆ మహానగరం దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే మహా నగరాల కంటే గొప్పగా ఉండాలని సంకల్పంతో సీఎం ముందుకెళుతున్నారని చెప్పారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అమరావతి రాజధానికి చేరుకోవడానికి వెస్ట్ బైపాస్ నిర్మాణం వల్ల చాలా అతి తక్కువ సమయం పడుతుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు కూడా మైలవరం నియోజకవర్గంలోనే ఉందని, కూటమి ప్రభుత్వ హయాంలోనే ఇది పూర్తవుతుందని చెప్పారు. ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ పూర్తయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందుకు భూసేకరణ నోటిఫికేషన్ కూడా ఇచ్చారని, దాములూరు మీదుగా అమరావతికి రైల్వే లైన్ ఉంటుందన్నారు. అనంతరం మంత్రి సవిత, ఎమ్మెల్యే ఆనందరావులను దుశ్శాలువాలతో సత్కరించి కొండపల్లి బొమ్మలను బహూకరించారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మైలవరం నియోజకవర్గ పరిశీలకుడు ధారునాయక్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతుపాటి బాల కోటేశ్వరరావు, గొల్లపూడి ఏఎంసీ చైర్మన్ నర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంకు చైర్మన్ గా నియమితులైన నెట్టెం రఘురామ్ కు ఏపీ ఎంపీఏ శుభాకాంక్షలు



**జగ్గయ్యపేట ఏప్రిల్ 29 (వార్తప్రభ)**కేడిసిసి బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ను మంగళవారం నియోజకవర్గ ఏపీఎం పీఏ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో సంఘ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. భవిష్యత్తులో సహకార బ్యాంకింగ్ రంగంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఏపీ ఏ ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, బేతు రంగా , అమర్ సింగ్, బుడ్డి నాగేశ్వరరావు పుష్పలత, దేవరకొండ శ్రీనివాసరావు, తాళ్లూరు దుర్గా, హనుమంతు, మాదిరాజు సుబ్బారావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యను మోసగించిన భర్తపై కేసు

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** భార్యకు తెలియకుండా రెండో వివాహం చేసుకుని మోసగించిన భర్తపై ఇబ్రహీంపట్నం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం కొండపల్లికి చెందిన కె.స్వాతికి 2011లో శ్యామ్ బాబుతో వివాహమైంది. ఒక నెల మాత్రమే వారి కాపురం సజావుగా సాగింది. అనంతరం బెంగళూరులో కాపురం పెట్టగా తరచూ గొడవలు జరుగుతుండేవి. ఆమెను భర్త శారీరకంగా హింసించడంతో నాలుగు సార్లు గర్భస్రావం జరిగింది. 2017లో ఐదోసారి గర్భం దాల్చగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అప్పటి నుంచి స్వాతి కొండపల్లిలోని పుట్టింటి వద్ద ఉంటోంది. ఆమె ఏడు సంవత్సరాల పాప బ్రెయిన్ సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. కాగా తన భర్త శ్యామ్ బాబు తనకు తెలియకుండా మరొకరిని వివాహం చేసుకున్నాడని, ఆమెకు 13 సంవత్సరాల కుమార్తె ఉందని, భర్త తన వద్దకు రాకుండా తనను, తన కుమార్తెను మోసగించినట్లు బాధితురాలు స్వాతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వృక్ష శాస్త్రంలో పిహెచ్ డి పట్టాను సాధించిన అఫ్రీన్ సుల్తానా

**ఆదిలాబాద్ ఏప్రిల్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి)::** పట్టణంలోని మసూద్ నగర్ నివాసి కి వృక్షశాస్త్రం సబ్జెక్టులో "పిహెచ్‌డి" పట్టా లభించింది.మంగళవారం ఆమె మీడియాకి తెలియజేస్తూ తను "చెరకు,పొగాకు" ద్వారా సంభవించే వ్యాధుల నిరోధకత పై చేసిన పరిశోధనకు గాను సహారన్ పూర్ లోని గ్లోకుల్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డికి అర్హతగా ప్రకటించిందన్నారు.అఫ్రీన్ సుల్తానా తన పరిశోధనను సూపర్‌వైజర్ డాక్టర్ విశాల్ కుమార్ చంపా పర్యవేక్షణలో పూర్తి చేశారు.ఆమె పరిశోధనా పరీక్ష యొక్క వైవా ఫిబ్రవరి 3, 2025న విశ్వవిద్యాలయంలో ఎగ్జామినర్ డాక్టర్ ప్రియాంక అసోసియేట్ ప్రొఫెసర్, సూపర్‌వైజర్ డాక్టర్ విశాల్ కుమార్ చంపా అసిస్టెంట్ ప్రొఫెసర్,అలాగే విశ్వవిద్యాలయ వృక్షశాస్త్రం సబ్జెక్టులో ఇతర నిపుణుల సమక్షంలో జరిగిందని తెలిపారు.అఫ్రీన్ సుల్తానా తన విజయానికి ముందుగా అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ,తన విద్యా ప్రయాణంలో తన భర్త ముహమ్మద్ అబ్దుల్ వాజిద్,మసూద్ నగర్ మద్దతు,మార్గదర్శకత్వం తనకు తోడుగా నిలిచాయని,తన తల్లిదండ్రులు సయ్యద్ అఖ్తర్ అలీ,షహనాజ్ బేగం ఆశీర్వాదం,ప్రార్థనలు తోడయ్యాయని,ఆమె సోదరుడు సయ్యద్ అర్షద్ అలీ,మొహల్లా బడా తన విద్యా ప్రయాణంలో పూర్తి సహకారం అందించాలని తెలిపారు.ఆమెకు బంధుమిత్రులు,పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## రీల్స్ కోసం వచ్చి నీటి క్వారీలో పడి యువకుడు మృతి

**మేడ్చల్, ఏప్రిల్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం అటవీ ప్రాంతంలో గల నీటి క్వారీలో పడి తరుణ్ (17) మృతి చెందాడు. మేడ్చల్ జిల్లా, కౌకూర్ భరత్ నగర్ కాలనీకి చెందిన ఆరుగురు యువకులు రిల్స్ చేయడానికి అని కెమెరా తీసుకొని జవహర్ నగర్ లోని అడవి ప్రాంతంలో గల ఒక క్వారీకి చేరారు. ఫోటోషూట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటి క్వారీలో తరుణ్ పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడు.

## ప్రధాని సభకు జగ్గయ్యపేట నుండి జన సునామీ కదిలి రావాలి

**జగ్గయ్యపేట ఏప్రియల్ 29 (వార్తప్రభ)**మే 2 న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సభని జయప్రదం చేయాలని జగ్గయ్యపేట పట్టణంలో ఎస్ వి ఎస్. కళ్యాణమండపంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా బిసి మంత్రి సవిత , జిల్లాపార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ , మాదిగ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని శరవేగంతో అభివృద్ధి చేస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను మహాసభను జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన కూటమి నాయకుల సమన్వయంతో జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి 20వేల మందిని అమరావతి మోడీ సభకు తరలి వెళ్లేలా కార్యచరణ రూపొందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గత ఐదేళ్లు పడిన కష్టాన్ని ప్రజలు గుర్తుచేసుకొని కసిగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభానికి తరలి రావాలని పెద్దలు కోరారు. ఒక్క అవకాశం ఉంటూ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. దివంగత ఎన్టి రామారావు మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి చేర్చితే జగన్మోహన్ రెడ్డి తన తుగ్లక్ చర్యలతో



తెలుగువారి పరువును ప్రపంచ స్థాయిలో తీశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచం నచ్చే రాజధానిగా అమరావతిని నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాటిని అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా సమపాళ్లలో ముందుకు తీసుకు వెళుతున్న నాయకత్వ దక్షత కేవలం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి హాయంలో స్కీములు పేరుతో పెట్టిన సంక్షేమ పథకాలు అన్ని పోయి స్కాములుగా మిగిలాయని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

**మే 20న కార్మికుల హక్కుల పరిరక్షణకై జరిగే సమ్మెను జయప్రదం చేయండి.**




**జగ్గయ్యపేట ఏప్రియల్ 29 (వార్తప్రభ)** మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలని మరియు కార్మిక హక్కుల కోసం మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని బూదవాడ, ధర్మవరపు తండా గ్రామంలో మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం సోమేశ్వరరావు మాట్లాడుతూకార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ముఠా, రవాణా తదితర కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టాన్ని పునరుద్ధరించాలని, లేబర్ వెల్ఫేర్ ఫండ్ పునరుద్ధించాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, దీనికై మే 20న సమ్మె దేశవ్యాప్తంగా చేయబోతున్నట్లు కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలు ఉధృతంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని, పని గంటల పెంపు, పని భారం, అరకొర జీతాలు కార్మికుల సంక్షేమాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టి అంబానీ ఆదాని వేలకోట్ల రూపాయలు సబ్సిడీల పేరుతో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ ప్రైవేటీకరణకు ఆజ్యం పోస్తుందని, కార్మికుల పని గంటలు పెంచి శ్రమ దోపిడీకి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు సిఫార్సు చేయడం దుర్మార్గమన్నారు. కార్మిక హక్కులు కాల రాస్తే సిఐటియు కార్మికుల పక్షాన ఉధృతం పోరాటాలును చేస్తామని హెచ్చరించారు. కనీస వేతనాలు చట్టం, పిఎఫ్, ఈఎస్ఐ, వైద్య సౌకర్యాలు కార్మికులకు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం కావడం, కేంద్రం కార్పొరేట్లకు దాసోహం చేస్తున్నారన్నారు. అనంతరం మే 20న జరిగే కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, మండల నాయకులు రాంప్రసాద్, కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గోపినాయక్, వివి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి సేకరణ తప్పదా

**విజయవాడ, ఏప్రిల్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** నవ్యాంధ్ర రాజధానిని నభూతో న భవిష్యత్ అన్న రేంజ్‌లో నిర్మిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధాని మోదీతో అమరావతి రీ లాంచ్‌కు ప్లాన్ చేసిన ఏపీ సర్కార్ రూ.77వేల కోట్ల పనులు ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే రాజధానిలో రెండో విడత భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. భూ సమీకరణ విధానంలో భూములు ఇచ్చేందుకు సిద్ధమైన గ్రామాల్లో సభలు నిర్వహిస్తుంది. మరో పది వేల ఎకరాలను మలి విడతలో సమీకరించుకునేందుకు ఆయా గ్రామాల్లో ప్రాథమిక సమావేశాలను పూర్తి చేసింది. అమరావతి మండలంలోని మూడు గ్రామాల సభల్లో భూములు ఇచ్చేందుకు సిద్ధమే అంటూనే పలు సమస్యలను ప్రభుత్వం ముందుంచారు. అత్యధికులు అభిప్రాయం ప్రకారమే ముందడగు వేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంటుంది.అమరావతి రాజధాని నిర్మాణం కోసం గతంలో ముప్పై నాలుగు వేల ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. ఆ భూముల్లో అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఊపందుకున్నాయి. ఇదే సమయంలో రాజధానిలో రైల్వే లైన్ ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్డు, పోలవరం, బనకచర్ల ప్రాజెక్టల కోసం అమరావతి మండలంలోని పలు గ్రామాల్లో భూసేకరణ చేయాల్సి ఉంది.అమరావతి మండలంలోని వైకుంఠపురం, యండ్రాయి, పెద మద్దూరు, కర్లపూడి గ్రామాల్లో రైతులు భూములిచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలోనే రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించింది. ఈ నాలుగు గ్రామాల్లో కలిసి పది వేల ఎకరాల భూమి ఉంది. వీటిల్లో వైకుంఠపురం, యండ్రాయి, పెద మద్దూరు గ్రామాల్లో గ్రామ సభలు పూర్తయ్యాయి. అత్యధిక శాతం మంది రైతులు భూములిచ్చేందుకు సిద్ధంగానే ఉన్నట్లు చెప్పారు. ఈ గ్రామ సభల్లో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో పాటు సత్తెనపల్లి ఆర్డీవో రమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు. భూసేకరణ విధానంలో భూములిస్తే రైతులు నష్టపోతారని భూ సమీకరణ విధానంలో పొలాలు అప్పగిస్తే మేలు జరుగుతుందన్న అభిప్రాయాన్ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యక్తం చేశారు.రాజధాని అవసరాల కోసం భూములిచ్చేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని, తమ డిమాండ్స్ కూడా ప్రభుత్వం విని పరిష్కారం చూపాలని రైతులు అధికారులతో చెప్పారు. గ్రామ కంఠం నుండి 500 మీటర్ల వెలుపలనే భూ సమీకరణ చేయాలన్నారు. రోడ్డు వెంట భూముల అధిక విలువైనవని వాటికి రాజధానిలో ఇచ్చిన జరీబు భూముల ప్యాకేజ్ ఇవ్వాలన్నారు. తమకు కోర్ క్యాపిటల్లోనే భూ కేటాయింపులు ఉండేలా చూడాలన్నారు. వైకుంఠపురంలో ఇనాం భూముల సమస్యను ముందుగా పరిష్కరించి ఆ తర్వాతే భూ సమీకరణ చేయాలని కొంతమంది సూచించారు.

## ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగేలా నేషనల్ హైవే పై లారీలు నిలిపితే చర్యలు

**- ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** జాతీయ రహదారిపై ఎక్కడపడితే అక్కడ ఇష్టారాజ్యంగా లారీలు పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఆర్ఎస్సై బి.లక్ష్మణరావు హెచ్చరించారు. ఇటీవల బూడిద లారీలు పార్కింగ్ చేయటంతో ఇబ్బందులు పడుతున్నామని పశ్చిమ ఇబ్రహీంపట్నం వాసులు రోడ్డెక్కిన సంగతి విధితమే. దీనిపై స్పందించిన ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు మంగళవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నేషనల్ హైవే పక్కన పార్కింగ్ చేసిన వాహనాలకు చలానా విధించారు. ట్రక్ టర్మినల్ కు వెళ్లేదారి లో అడ్డంగా పెట్టిన లారీలను తొలగించారు. మరోసారి పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లారీ యజమానులను హెచ్చరించారు. లారీల పార్కింగ్ వల్ల ట్రాఫిక్ కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, లారీలను ఎలాంటి ఇబ్బందులు లేని స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెట్టామని, డివైడర్ల వద్ద బారికేడ్ల ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించగలుగుతున్నామని చెప్పారు. అందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## క్రమశిక్షణ, పట్టుదలకు వైభవ్ సూర్య వంశీ ప్రతిరూపం

**యువ క్రికెటర్లకు ఆదర్శం ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**14 ఏళ్ల వయస్సులో ఐపీఎల్ లో క్రికెట్ ఆడటమే కేవలం 35 బంతుల్లో సెంచరీ సాధించి అరుదైన రికార్డ్ క్రియేట్ చేసిన యువక్రికెటర్ వైభవ్ సూర్యవంశీ పై ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్నీ) హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా యంగ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ ప్రతిభను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశంసించారు. అతి చిన్న వయస్సులోనే దేశ వ్యాప్తంగా మాత్రమే కాక ప్రపంచ స్థాయిలో వైభవ్ సూర్య వంశీ గుర్తింపు సాధించటంతో చాలా ఆనందంగా వుందన్నారు. వైభవ్ సూర్యవంశీ చక్కటి ప్రతిభ కనబర్చారని కొనియాడారు. మంచి భవిష్యత్తు వుంటుందని, మరెన్నో రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఎపి నుంచి ఇలాంటి ప్రతిభావంతులైన ఆటగాళ్లను వెలికి తీసేందుకు ఏసీఏ కృషి చేస్తుందని తెలిపారు.వైభవ్ సాధించిన సెంచరీ ఆయన క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలకి నిదర్శనమని కొనియాడారు. యువ క్రికెటర్లు సూర్య వంశీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం తెలంగాణ రాష్ట్రం జగన్నాథపురానికి చెందిన వాసంపల్లి సాయి ఈ నెల 26న రాత్రి స్కూటీపై కొండపల్లి వస్తుండగా పారిశ్రామికవాడలో స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపుతప్పి కిందపడిపోయాడు. గాయపడిన అతన్ని 108లో చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. భార్య స్వప్న ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఐ ఎఫ్ టి యు.. ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం వద్ద కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం వద్ద ధర్నా అనంతరం ఇంచార్జ్ ఎస్ టు జిఎం దొంత వెంకట రామారావు కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులురాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలి, హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి లేదా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి మండుటెండలో సైతం చేయి చేయి కలిపి ధర్నా నిర్వహించిన కాంటాక్ట్ కార్మికులు మేడే కానుకగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ ఇరవై రెండు గెజిట్ చేసి అమలు చేయాలనీ, లేదా హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరుతూ మంగళ వారం నాడు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా కాంటాక్ట్ కార్మికులు స్థానిక జిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం ఏరియా ఇన్ చార్జి ఎస్ ఓ టు జి ఎం దొంత వెంకట రామారావు గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి వేతనాల పెంపుకై వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పరిస్థితనీ గొర్రె తోక బెత్తెడు అన్నట్లుగా వేతనాలు పెరగక నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశం అంటుతున్న నేటి తరుణంలో వేతనాల పెంపు అనివార్యం అని రేపు ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22 గెజిట్ చేసి అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు శుభవార్త చెప్పాలని ఆయన కోరారు. అదేవిధంగా బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను, మక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ వర్కర్లను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు అమలు చేయాలి,

# జీవించే హక్కును కాలరాస్తున్న ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులు

- పెర్క సునీత, పిఓడబ్ల్యూ (విముక్తి) అధ్యక్షతన జరిగిన చర్చాగోష్టిలో స్పష్టం చేసిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు.
- ఆపరేషన్ కగార్ ను ఎత్తివేసి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్.





**జవహర్ నగర్, ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)**ఉగ్ర భూతం, ఆపరేషన్ కగార్ రెండు కూడ దేశ ప్రజలకు ప్రమాదం అని, అవి జీవించే హక్కును కాలరాస్తున్న అమానవీయమైన దాడులకు వ్యతిరేకంగా ఎక్కడికక్కడ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఆసన్నమైనదని జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు స్పష్టం చేశారు. 2025, ఏప్రిల్-28, సోమవారం రోజు సాయంత్రం, దళిత సంక్షేమ భవన్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, కాప్రా, మేడ్చల్ లో పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత అధ్యక్షతన జమ్మూలో ఉగ్రదాడి మరియు మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న వరుస దాడులపై చర్చా కార్యక్రమం" వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. మానవత్వాన్ని మంట గలిపే ఆపరేషన్ కగార్, ఉగ్రదాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ ఎం.డి. పాషామియా, టి.కాలేషా ప్రకటించారు. మతం పేరుతో ఉన్మాద ప్రేరేపిత ఉగ్రదాడులు, ఆర్ఎస్ఎస్ ఏజెండాలో బాగమైన ఒకేచట్టం, ఒకేమతం, ఒకే రాజ్యాంగ లక్ష్య సాధనకు మణిపూర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో విద్వేషపూరిత ఘర్షణలు, ఆపరేషన్ కగార్ పేరుతో వరుసగా జరుగుతున్న దాడులు అన్నికూడ కార్పొరేట్ సంస్థల దోపిడీకి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ విధానాలే కారణం అని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ కగార్ పై స్పందిస్తున్నారని, దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాలకే పెద్దపీట వేసిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు, క్రొవొత్తుల ప్రదర్శనలు జరిగాయని, ఆదివాసి ప్రజలను అపరేషన్ కగార్ పేరుతో హతమార్చడం అప్రజాస్వామికం అని, వెంటనే శాంతి చర్చల ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, నగేష్ డిమాండ్ చేశారు. వైదిక బ్రాహ్మణీయ మనువాద కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వలనే జమ్మూలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఆదివాసులను, వారికి మద్దతుగా నిలబడిన మావోయిస్టులను కగార్ పేరతో చంపడాన్ని ఖండిస్తూ, వెంటనే శాంతి చర్చలు జరపాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ యాదన్న, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, డిమాండ్ చేశారు. మధ్యభారత దేశంలో 600 సైనిక క్యాంపులు, 7 లక్షల కేంద్ర మిలటరీ బలగాలు గత పదిహేను నెలలుగా ఆదివాసులను, వారి న్యాయమైన, ప్రజాస్వామికమైన 1996 పేసా చట్టం లాంటి అటవీ హక్కుల సంరక్షణకు పాటుపడుతున్న మావోయిస్టులను ఇప్పటిదాకా సుమారు 500 మందిని ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చారని, బుద్ధి జీవులు, మేదావులు, ప్రజలు ఐక్యంగా జీవించే హక్కును నిలబెట్టుకోవాలని, ఆపరేషన్ కగార్ అంటే? అంతిమ యుద్ధం అని గ్రహించి, ఆదివాసి ప్రజలపై జరుపుతున్న ఈ యుద్ధాన్ని ఆపడానికి శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేలా ఒత్తిడి పెంచాలని పౌర సమాజానికి పిడిఎం చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. జమ్మూలో ఉగ్రదాడి జరిగిన, ఒక గంటన్నర తర్వాత భద్రతా దళాలు ఘటన స్థలానికి చేరుకున్నాయంటే? పర్యాటకుల పట్ల కేంద్రం ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, మతం పేరు తెలుసుకొని కాల్పులు జరిపారని మీడియా ముందు చెప్పాలని ఒకపసిబిడ్డ తల్లిని పట్టుకుని స్థానిక బీజేపీకి చెందిన వ్యక్తి బెదిరించిన తీరు మానవత్వానికి, సభ్యసమాజానికే మాయనిమచ్చ అని, అమాయక గిరిజన ప్రజల హక్కుల ఉల్లంఘనకు బీజేపీ ప్రభుత్వం పాల్పడడాన్ని కవి, రచయిత ఎస్.కె.మీరా ఖండించారు. 28 రకాల అపారమైన అటవీ ఖనిజ సంపదలను ఆదానీ, అంబానీ లాంటి బడాబాబుల దోపిడీకి కట్టబెట్టెందుకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల బూచిని చూపించి, ఆదునిక యుద్ధ పరికలతో ఆదివాసులను కాల్చి చంపుతున్నారని, ఉగ్రవాదం తన లక్ష్య సాధనకు అమాయక ప్రజలను పొట్టన పెట్టుకోవడాన్ని పీకేఎం జాన్ తీవ్రంగా మండిపడ్డారు.డబుల్ ఇంజన్ సర్కార్ బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధ అప్రజాస్వామిక విధానాలు కార్పొరేట్ల ప్రయోజనాలకోసం జరిగిన దాడులుగా భహుజన సత్త బండకింది సింగరయ్య గౌడ్, భహుజన రక్షణ సమితి జావేద్, విజయ్ శంకర్ అభివర్ణించారు. ఇప్పటిదాకా జరిగిన ఆదివాసి, మావోయిస్టు హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీచే విచారణ చేపట్టాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు బుద్ధి జీవులు, మేదావులు ముందుకు తెచ్చిన శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ తన సంసిద్ధతను వ్యక్తం చేసిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కూడ శాంతి చర్చలకు సిద్ధపడాలని ఈ సందర్భంగా ఇష్వా షేక్ షావలి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరియు దళిత సంక్షేమ భవన్ జేసుదాసు, వికలాంగుల సంఘం అంజనేయులు, ముస్లిం కమిటీ సైయద్, వహీద్, ఇష్వా బడిగే వెంకటేష్ తదితరులు ఈ చర్చా గోష్టిలో పాల్గొన్నారు.

# ప్రపంచ ఇడ్లీ దినోత్సవం



ఇడ్లీలో తేలికగా జీర్ణమయ్యే గుణం ఉన్నందున పసి పిల్లలు తల్లి పాలు తాగనప్పుడు నీటిలో గాని, పాలలో గానీ ఇడ్లీని వేసి మెత్తగా చేసి పిల్లకు పెడుతుంటారు. రోగలకు ఆహారంగా ఇస్తుంటారు. భారత దేశంలో ఇడ్లీలేని హెూటల్ లేదంటే నమ్మండి! ఇడ్లీ దక్షిణ భారతదేశంలోను,శ్రీలంకలోను ప్రసిద్ధి చెందిన అల్పాహారం. దీనిని బియ్యం, మినపప్పు పిండితో తయారు చేస్తారు. తెలుగులో ఇడ్లీని "ఇడ్డెన" అని కూడా అంటారు. ఒక ఇడ్లీలో దాదాపు 40 నుండి 60 క్యాలరీలు ఉంటాయి. మినప పప్పులోని ప్రొటీన్లు, బియ్యం రవ్వలోని పిండి పదార్థాలు శరీరానికి శక్తినిస్తాయి. ఇడ్లీ తయారీలో రవ్వకు బదులుగా బ్రౌన్ రైస్ వాడితే పీచు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్లు శరీరానికి లభిస్తాయి. ఇడ్లీలో పిండి పదార్థాలు ఉండటం వల్ల తేలికగా జీర్ణం అవుతాయి. ప్రస్తుత రోజుల్లో చాలారకాలుగా ఇడ్లీలు తయారు చేస్తున్నారు. బియ్యానికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల్ని ఉపయోగించి ఇడ్లీలను తయారు చేస్తున్నారు. మినుములు, కొర్రలు, రాగి వంటి వాటితోను, కొద్ది పాళ్ళలో క్యారెట్ తురుము, ఆకుకూరలను జోడించి కూడా ఇడ్లీలను తయారు చేస్తున్నారు. వీటిలో ప్రొటీన్లు, పీచు పదార్థాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. ఇడ్లీకి ఇండియాలో అంత డిమాండు ఉంది. ఇండోనేషియాలో పులియబెట్టిన ఆహారంగా ఇడ్లీ ఉద్భవించింది. ఇది క్రీస్తుశకం 800-1200లో భారతదేశానికి వచ్చింది. దక్షిణ భారత ప్రజలు ఎక్కువగా ఇడ్లీని సాంబార్, పచ్చడితో తింటుంటారు. ఇడ్లీ దక్షిణ భారతదేశ ప్రధాన వంటకంగా ప్రపంచంలోనే ప్రసిద్ధి గాంచింది. ఇడ్లీకి 'ఇండియన్ ఫుడ్'గా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. మంచి గుణాలున్న ఇడ్లీకీ కూడా ప్రత్యేకమైన రోజు లేకుంటే ఎలా? అందుకే... 2015లో చెన్నెకి చెందిన ఇడ్లీ క్యాటరర్ ఎనియావన్ దీనిని ప్రారంభించారు. మార్చి 30న ఇడ్లీ దినోత్సవం నిర్వహించుకునేందుకు ఎనియవన్ సుమారు 1,328 రకాల ఇడ్లీలను తయారు చేసి.. ఇడ్లీ ప్రత్యేకతను, ప్రముఖ్యతను ప్రపంచానికి చాటాడు.అంతేకాదు. 'ప్రపంచ ఇడ్లీ దినోత్సవం'ని పురస్కరించుకుని ఏకంగా 44 కిలోల ఇడ్లీని కట్ చేసి సంబరాలు కూడా చేశాడు.ప్రపంచ ఇడ్లీ దినోత్సవం ఏడాదికోసారి మార్చి 30న వస్తుంది. కానీ, సగటు దక్షిణాది కుటుంబాలకు మాత్రం ప్రతిరోజూ ఇడ్లీ దినోత్సవమే. రకరకాల చట్నీలతో,పసందైన రుచులతో రకరకాల కాంబినేషన్ లతో ఇడ్లీలను సంతృప్తిగా తినండి, మంచి ఆరోగ్యం పొందండి.

-కొల్లాబత్తుల సూర్య కుమార్.

# బీసీల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం

## ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్







**చీరాల, ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)**బీసీలు, యాదవుల జీవితాలలో వెలుగులు నింపే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ గోళ్ళ నరసింహ యాదవ్ అన్నారు. చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు పనిచేస్తున్నారని, చీరాల నియోజకవర్గం నందు బీసీ కులాలు యాదవుల అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో సువర్ణాధ్యాయానికి అమరావతి వేదిక కానుంది. మే 2 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభం కానున్నాయి. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి.. నినాదంతో ప్రతి కుటుంబం నుంచి ఒకరు మోదీ సభకు విచ్చేసి అమరావతి రాజధాని పునర్నిర్మాణ మహెూత్సవంలో పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.బీసీలకు టీడీపీ రక్షణ కవచంగా ఉంది. ఆ వర్గాలకు గుర్తింపు తెచ్చింది నాడు ఎన్టీ రామారావు అయితే... ప్రస్తుతం సీఎం చంద్రబాబు అన్ని రంగాల్లో ప్రాధాన్యమిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు'వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలహీనవర్గాలను ఊచకోత కోశారు. జగన్ 56 కార్పొరేషను పెట్టి పైసా కేటాయించకుండా బీసీలను మోసం చేశారు' అని అన్నారు. 'వైసీపీ ప్రభుత్వంలో బీసీలపై దాడులు, హత్యలు జరిగాయి. సీఎం చంద్రబాబు బీసీలకు ప్రాధాన్యమిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో 8 మంది బీసీ మంత్రులు ఉన్నారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో బీసీలకు 876 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షనీయమన్నారు. బడ్జెట్ లో కేటాయించిన నిధులను ఏబీసీడీఈ గ్రూపులుగా విభజించగా డీ గ్రూపులోని 20 కులాలకు సుమారు 200 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వెనుకబడిన వర్గాల జీవితాలలో వెలుగు నింపేందుకు కుల వృత్తులను అభివృద్ధి పరచడానికి ఆదరణ పథకం ద్వారా ఆదుకోవడానికి 1000 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. గత ఏడాది బీసీలకు తొలివిడతగా భారీగా రుణాలు మంజూ చేశారన్నారు. 2025- 26 లో కూడా ఎన్డీఏ ప్రభుత్వం బీసీలు, యాదవుల జీవితాల్లో వెలుగు నింపేందుకు గణనీయమైన నిధులు కేటాయించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్, పాపాయిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటరావు, అక్కయ్యపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు రాముడు , చీరాల నగర్ సోమయ్య, బాలాజీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల్లో పదోన్నతులను నిలిపివేసిన హైకోర్టు




**హైదరాబాద్ ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** : విద్యుత్ ట్రాన్స్కో, జెన్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల్లో సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తేదీ జూన్ 2, 2014 నుండి ఇచ్చిన పదోన్నతుల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పర్యవాసనంగా రావలసిన సీనియారిటీకి సంబంధించి పదోన్నతులను ఎనిమిది వారాల్లో సమీక్షించి నష్టపోయిన బిసి, ఓసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడెపాక కుమార స్వామి, తెలంగాణ విద్యుత్ బిసి, ఓసి ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి కన్వీనర్ ముత్యం వెంకన్న గౌడ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం పిటిషన్ జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు బెంచ్ ముందుకు వచ్చింది పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది గోడ శివ వాదనలు వినిపిస్తూ, విద్యుత్ సంస్థల్లో వేలాది పదోన్నతులను షరతులతో ఆడ్ హక్ పద్ధతిలో హైకోర్టు, సుప్రీంకోర్టు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను లెక్కచేయకుండా యాజమాన్యాలు పదోన్నతులు ఇస్తున్నారని. ఫలితంగా వందలాది బీసీ, ఓసి ఉద్యోగులకు పైస్థాయి ఉద్యోగాల్లో పదోన్నతులు రావడంలేదని, కాల పరిమితితో హైకోర్టు ఉత్తర్వులు ఇస్తే తప్ప ఇచ్చిన పదోన్నతులను సమీక్షించే అవకాశం లేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బదులుగా యాజమాన్యాల తరపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ ఇప్పటికే రివ్యూ పిటిషన్ పెండింగ్లో ఉందని కావున ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకూడదని కోర్టుకు విన్నవిచ్చారు. అయినప్పటికీ ఇరువైపుల వాదనలు విన్న న్యాయమూర్తి ఇప్పటికే ఏడు సంవత్సరాల కాలం అయిపోయిందని గతంలో డివిజన్ 2018లో ఉత్తర్వులు ఇచ్చిందని, అందువల్ల వేరేబెంచ్ లో ఉన్న రివ్యూ పిటిషన్ విచారణ పూర్తి అయ్యేవరకు మొత్తం విద్యుత్ సంస్థల్లో ఎలాంటి పదోన్నతులు ఇవ్వరాదని మధ్యంత ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ బిసి, ఓసి ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ కోడెపాక కుమార స్వామి, వైస్ చైర్మన్ ఆర్ .సుధాకర్ రెడ్డి, కన్వీనర్ ముత్యం వెంకన్న గౌడ్, కోకన్వీనర్ సి .భాను ప్రకాష్ తదితర నాయకులు హైకోర్టు ఉత్తర్వులను స్వాగతిస్తూ ఇప్పటికైనా యాజమాన్యాలు మొండి వైఖరిని ప్రదర్శించకుండా వెంటనే పదోన్నతుల సమీక్షించి నష్టపోయిన వందలాది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని. గతంలో యాజమాన్యాలు మొండి వైఖరిచేత పదోన్నతులు ఇవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజనలో వందల కోట్ల రూపాయల నష్టం సంస్థలకు వాటిల్లిందని. ఇప్పటికే తెలంగాణ సచివాలయంలో హైకోర్టు ఉత్తర్వులను అమలు చేసి పదోన్నతులు సమీక్షించారని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేస్తున్నారని తెలుపుతూ, వెంటనే సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి చొరువచూపి ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# జెసిఎం సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ క్లాసులు

## - పాస్టర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జటంగి డేవిడ్



**తొర్రూర్ ఏప్రిల్29 (వార్తా ప్రభ)**జిల్లాపాస్టర్ల సంఘం ఉపాధ్యక్షులుపాస్టర్ డేవిడ్ మరియు గ్లోరీ ఆధ్వర్యంలో నిన్నటి సోమ మంగళవారాల్లో జేసిఎం ప్రార్ధన మందిరం దంతాలపల్లి, తొర్రూర్ నందు చిన్న పిల్లల సమ్మర్ క్లాసులు నిర్వహించబడినది తొర్రూరు మరియు పరిసర గ్రామముల నుండి చిన్నపిల్లలు హాజరై ఆటలు పాటలు నేర్చు కొని సంతోషించారు ఈ కార్యక్రమానికి అలుగునూరు నుంచి కిరణ్ పాల్ వారి బృందంతో పాలుపంచుకున్నారు ముఖ్య అతిథులుగా పాస్టర్ జంగాల జాన్సన్ గారు హాజరైనారు మీరు మాట్లాడుతూ సమ్మర్ దినములలో పిల్లలు ఎండలకు వెళ్లి ఎండ దెబ్బ తగలకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో జరగాలని పిల్లలందరినీ చైతన్యవంతులను చేయాలని వారు ఆకాంక్షించారు పిల్లలు కూడా ఇలాంటి క్లాసులు ఇంకా చాలా రోజులు జరిగితే బాగుండునని అభిప్రాయపడ్డారు జయప్రయాసాలకు ఓర్చి పిల్లలను ఇలాగ తీర్చిదిద్దినందుకు స్థానిక దైవజనులను అభినందించారు దేవునికి మహిమ కలుగును గాక

# అధోగతి పాలు చేసింది చాలక విమర్శలా



**నల్లగొండ,ఏప్రియల్ 29:(వార్తా ప్రభ)** అప్పులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది చాలక నిజాయితీతో సమర్ధవంతంగా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శలు చేయడం పట్ల రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిందే తడవుగా అభివృద్ధి, సంక్షేమానికి రూట్ మ్యాప్ రూపొందించుకుని ముందుకు పోతున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం పట్ల ఆయన కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నీ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అదనపు బ్లాక్ నిర్మాణం శంకుస్థాపనతో పాటు 46 కోట్ల అంచనా వ్యయంతో నల్లగొండ మండలం నర్సింగ్ బట్ల,దోమలపల్లి గ్రామాలలో నిర్మించిన ఎస్.ఎల్.బి.సి హైలెవల్ మూడు ఎత్తి పోతల పథకాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగించారునల్గొండ, భోనగిరి లోకసభ సభ్యులు కుందురు రఘువిర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్,శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వేముల వీరేశం, కుందురు జయదిర్ రెడ్డి,బాలు నాయక్,మందుల శామ్యేల్, బి.లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్, ఎస్.పి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం రోజున వరంగల్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారురాష్ట్ర ప్రజలు నిజ నిజాలు గ్రహించి నందునే మొన్నటి ఎన్నికల్లో ఇంటికి పంపడంతో పాటు లోకసభ ఎన్నికల్లో రిక్త హస్తం చూపించినా బి.ఆర్.ఎస్ గుణపాఠం నేర్చుకోలేదని ఆయన విమర్శించారుపదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో అప్పనంగా ఆంధ్రప్రదేశ్ కు 500 టి.యం.సి లు అప్పనంగా అప్పగించింది చాలక కాంగ్రెస్ పార్టీ పై మా ప్రభుత్వంపై ఎదురు దాడి చేయడం హేయమైనదని ఆయన అభివర్ణించారుకృష్ణానది జలాశయాలలో 899 తెలంగాణాకు కేవలం 299 టి.యం.సి ల కేటాయింపుకు అంగీకరించి రాష్ట్రాన్ని అన్యాయం చేసింది చాలదా అని ఆయన విరుచుకుపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణా రాష్ట్ర హక్కుగా ఉన్న 500 టి.యం.సి ల నీటివాట కోసం పోరాటం చేస్తుందన్నారు.పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో చేసిన అప్పు భవిష్యత్ తరాలకు కుడా భారంగా పరిణమించిందని,అంత అప్పు చేసినా గత ప్రభుత్వం సాధించింది శూన్యంగా మారిందని ఆయన దెప్పి పొడిచారు.సాగునీటి ప్రాజెక్టులపై కోటి 81 లక్షల కోట్లు ఖర్చు పెట్టడమే ఇందుకు అద్దం పట్టుతుందన్నారు.అయినా సాగునీటి విస్తీర్ణంలో కొత్తగా సాదించేదేమి లేదని ఆయన అన్నారుపాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పై 27,000 వేల కోట్లు,సీతారామ ఎత్తిపోతల పథకంపై 9,000 కోట్లు ఖర్చు చేసినా సాగులోకి కొత్తగా ఒక్క ఏకరా రాలేదని ఆయన దుయ్యబట్టారులక్షకోట్లు ఖర్చు చేసి మీ ప్రభుత్వ హయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మీ ప్రభుత్వ హయంలోనే కూలి పోవడానికి మించి మరో పరాకాష్ట ఉండదన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడిన కాళేశ్వరం ప్రాజెక్టు మీ పాలనలో జరిగిన డొల్ల తనానికి అద్దం పడుతోందన్నారు

# ఎమ్మెల్యే మదన్ మోహన చొరవతోనే లింగంపేట మండలం భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ ఎంపిక

**కామారెడ్డి,ఏప్రిల్, 29:(వార్తా ప్రభ)** కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం శెట్పల్లి గ్రామం నందు నిర్వహించిన భూభారతి చట్టం అవగాహనా సదస్సు (పైలట్ ప్రాజెక్ట్) కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మరియు ఎంపీ సురేష్ శెట్కార్.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతు లింగంపేట మండల ప్రాంతం భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ గ ఎంపిక చేసినందుకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి మరియు మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే మదన్ మోహన్ ధన్యవాదాలు తెలిపారు. ధరణి పోర్టల్ వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా నియోజకవర్గ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. భూభారతి చట్టం తేవడంతో రైతుల భూమి సమస్యలు తొలిగిపోతాయి అని ధీమా వ్యక్తం చేసారు. లింగంపేట మండలం భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక అయిన విషయం తనకు తెల్వగానే చాల సంతోషం అనిపించింది అని ఎమ్మెల్యే అన్నారు. ఎల్లారెడ్డి చరిత్రలో రెవెన్యూ మంత్రి రావడం ఇదే మొదటిసారి అని తెలిపారు. అతి తక్కువ సమయంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా, రైతుల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ, కలెక్టర్లు మరియు రైతులతో సమగ్ర చర్చలు జరిపిన తర్వాత ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రజల నుండి స్వీకరించిన సలహాలను కూడా ఈ చట్టంలో పరిగణనలోకి తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ చట్టం అమలుకు ముందుగా, నాలుగు ప్రాంతాల్లో నాలుగు మండలాలను పైలట్ ప్రాజెక్టులుగా ఎంచుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన చొరవతోనే లింగంపేట మండలం పైలట్ ప్రాజెక్ట్ ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టుల ద్వారా భూ సమస్యలను పరిశీలించి, రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకొచ్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జిల్లాను ప్రగతి పదంలో నడిపించాలి

● అభివృద్ధి సంక్షేమ పథకాల పూర్తిగా అమలు చేయడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలిలి

● వేసవిలో త్రాగునీటి ఎద్దడి ఎదుర్కోవడానికి, పారిశుధ్యం వంటి ప్రధాన సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి: రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి.



**చాట్రాయి, ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** అధికారులు, ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా పనిచేసి మండలాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళ్లాలని ముఖ్యంగా త్రాగునీటి సమస్యలేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. చాట్రాయి మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం మంత్రి పార్థసారథి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ మండల అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. మండలంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మండలంలో చేపడుతున్న శ్రీనిధి రుణాలు, డ్వాక్రా సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాల పంపిణీ సక్రమంగా అందేలా చూడాలని, ఈ రుణాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటుచేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ,వృద్ధాప్య, వితంతు పింఛన్ల పంపిణీ పూర్తి వివరాలపై మంత్రి అధికారులను ఆరా తీశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పెన్షన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును అధికారులు మంత్రికి తెలియజేసారు. వివిధ పథకాల ద్వారా అందిస్తున్న రాయితీలు, పించన్లు, ముద్రాలోన్లు తదితర వివరాలను డిఆర్డీఏ అధికారులు, పిఎమ్ఏవై అర్బన్ బిఎల్సి, పిఎమ్ఏవై గ్రామీణ్, ప్రధాన మంత్రి జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ తదితర అంశాలనుగృహ నిర్మాణ శాఖాధికారులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో చేపడుతున్న పనులు, నిధుల వ్యయం వివరాలను ఎన్ఆర్జిఎస్ అధికారులు మండలంలో చేపడుతున్న రోడ్ల పనులపై ఆర్ అండ్ బి అధికారులు, పశువులకు మంచినీటి, పశువుల మేత ఏర్పాటుపై ఆరా తీశారు. వేసవిలో పశువుల త్రాగునీటి సౌకర్యం నిమిత్తం గతంలో కట్టిన మంచినీటి తోట్టెలు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిని వినియోగించుకోవడానికి చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం పారిశుద్యంపై ఎక్కువ శ్రద్ధ కనబరుస్తుందన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖాధికారులతో సమీక్షిస్తూ చేపడుతున్న పనులపై ఆరా తీశారు. బోర్వేల్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని, ప్రతీ పంచాయతీలో మెటీరియల్ ఉంచడమే కాకుండా పూర్తి స్థాయిలో రికార్డులు నిర్వహించాలన్నారు. పర్యవేక్షణలోపమే ప్రధాన కారణమని తెలిపారు. త్రాగు నీరు, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మండలంలో ఎక్కడా త్రాగునీటి సమస్య ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని, కాలువలు కట్టేసి లోగా మంచినీటి చెరువులు నింపుకోవాలన్నారు. స్మశాన వాటిక నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. వేసవి దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.సి. కార్పొరేషన్, సాంఘిక సంక్షేమ శాఖ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ , వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ మరియు ఎంపవర్ మెంట్ శాఖల ప్రగతి నివేదికలపై సమీక్షించి వాటి అమలు పై అధికారులు చిత్త శుద్ధితో పని చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అంగన్వాడి సెంటర్లలో బాల బాలికలకు బాలామృతం పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలని శిశు సంక్షేమాధికారిని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు..

● జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్.





**విజయవాడ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ప్రధాని పర్యటనకు పటిష్ట ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్న నేపథ్యంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమామహేశ్వరరావు, కొలికపూడి శ్రీనివాసరావు, పర్యటన విధులు నిర్వహించే రూట్ ఆఫీసర్లు, ల్కైజనింగ్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మే 2వ తేదీ అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రానున్న దృష్ట్యా అందరి భాగస్వామ్యంతో పర్యటనను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్యాబినేట్ సబ్ కమీటి ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే పలు మార్లు సమావేశాలు నిర్వహించి దశ దిశ నిర్ధేశిస్తున్నారన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రాజధాని లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో సభా వేదికకు జిల్లా నుండి బస్సు సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా రైతులు, పారిశ్రామిక వేత్తలు, విద్య వైద్య వివిధ రంగాలకు చెందిన వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకురావాలన్నారు. వివిధ ప్రాంతాల నుండి బయలు దేరే బస్సులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నుండి సుమారు లక్ష మంది కార్యక్రమానికి హాజరు కానున్న నేపథ్యంలో త్రాగునీరు, ఆహారం, తదితర అవసరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఏర్పాట్లపై నిరంతర పర్యవేక్షణకు స్థానిక కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏర్పాట్ల సమన్వాయానికి ప్రత్యేక అధికారులకు భాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అధికారలు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమిష్టి భాగస్వామ్యంతో గౌరవ ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రధాన మంత్రి పర్యటనకు జిల్లా నుండి చేసిన ఏర్పాట్లను మంత్రికి వివరించారు. జిల్లా నుంచి ప్రధాన కార్యక్రమ వేదికకు చేరుకునేందుకు ఉన్న మార్గాలు, వివిధ ప్రాంతాలకు ఏర్పాటు చేసిన బస్సులు, ప్రతి బస్సుకు ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్‌లు, ప్రజలకు కల్పించిన సౌకర్యాలు, వైద్య శిభిరాలు, తదితరల అంశాల మొబల్కైజేషన్ ప్రణాళికను ఇన్‌చార్జ్ మంత్రికి వివరించారు. సమన్వయ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్. ఎం. ధ్యానచంద్ర, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డివో కె. చ్కైతన్య, తదితరులు ఉన్నారు.

# పీ4 మహా యజ్ఞంలో తొలి అడుగు

● రాష్ట్రంలోనే మొదటిసారిగా ముప్పాళ్లలో బంగారు కుటుంబాలకు మార్గదర్శుల సాయం ● భవిష్యత్తుకు భరోసాతో పేదలకు తీరనున్న వెతలు ● ఈ నలుగురు మార్గదర్శుల స్ఫూర్తి నాలుగు లక్షల మందికి ఆదర్శం కావాలి ● ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ముప్పాళ్లలో పడిన అడుగులు ● ఆర్థిక చేయూతే కాదు.. పేదరికం నుంచి బయటపడేంత వరకు మార్గనిర్దేశం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య









**విజయవాడ/నందిగామ,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన పీ 4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమంలో మరో గొప్ప ముందడుగు పడింది. రాష్ట్రంలోనే తొలిసారిగా నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలో బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. కేవలం ఆర్థిక సహాయం అందించి ఊరుకోవడమే కాదు.. ఓ పేద కుటుంబాన్ని పేదరికం నుంచి పూర్తిగా బయటపడే వరకు, ఆర్థికంగా నిలదొక్కుకొని సమాజంలో సగర్వంగా నిలబడేవరకు, ఆ కుటుంబం కూడా మార్గదర్శిగా ఎదిగేందుకు మార్గదర్శులు భరోసా కల్పించే ఈ బృహత్తర కార్యక్రమంలో తొలిగా నలుగురు మార్గదర్శులు తాము దత్తత తీసుకున్న కుటుంబాలకు సహాయం అందించారు. కలెక్టర్ లక్ష్మీశ, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య.. మార్గదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి క్రక్స్ బయోటెక్ ద్వారా పగడాల నాగరత్నం కుటుంబానికి, సెంటిని బయో ప్రొడక్ట్స్ ద్వారా కొండ్రు వెంకటరావమ్మ కుటుంబాలకు ఆటోలు అందజేశారు. ప్లైవుడ్ కంపెనీ ద్వారా పగడాల నాగరత్నం, కొండ్రు వెంకటరావమ్మ, ఉప్పెల్లి నాగజ్యోతి, బొబ్బా శ్రీలక్ష్మి, పగడాల ప్రియాంక, బోల్నిది శిరీషలకు కుట్టు మిషన్లు అందజేశారు. అంబా కోచ్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా బంగారు కుటుంబ సభ్యులు కె.లక్ష్మయ్య, కె.రమాదేవి దంపతులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. అదేవిధంగా మరో 9 మందికి అవసరమయ్యే మందులతో మెడికల్ కిట్లు అందజేశారు.

**పేదరికం నుంచి పూర్తిగా బయటపడే వరకు చేయిపట్టి నడిపించే మిషన్ పీ4: కలెక్టర్ లక్ష్మీశ..** కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చంద్రునిపై అడుగుపెట్టిన మొదటి వ్యక్తిగా గుర్తింపు సాధించిన సమయంలో నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్.. ఇక్కడ పడింది చిన్న అడుగే కావొచ్చు.. కానీ, మానవాళికి ఇది అతిపెద్ద ముందడుగు అన్నారు. ఈ రోజు ముప్పాళ్లలో నలుగురు మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాలు స్వయం సమృద్ధి సాధించేందుకు చేసిన ఈ సహాయపు చిన్న అడుగు పేదల జీవితాల్లో గొప్ప వెలుగు అని, ఈ స్ఫూర్తితో మరో నాలుగు లక్షల మంది మార్గద ర్శులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎంఈలు కూడా ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమం ఒక్కరోజుతో అయిపోయేది కాదని.. ఎన్‌టీఆర్ జిల్లాలోని 96 వేల కుటుంబాలూ అభివృద్ధి చెందే వరకు కొనసాగుతుందని, ఆయా కుటుంబా లను మార్గదర్శకులతో అనుసంధానించి, సమాజంలో ఉన్నతంగా ఎదిగే వరకు మార్గదర్శుల ద్వారా సహాయ సహకారాలు అందుతాయన్నారు. సీఎస్ఆర్ మాదిరి కాకుండా పీ4 అనేది ఓ వినూత్న కార్యక్రమమని.. రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ, ప్రపంచంలోనూ ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదాహరణకు బంగారు కుటుంబంలో ఏడో తరగతి చదువుతున్న ఓ అమ్మాయికి డాక్టర్ కావాలనే కోరిక ఉంది. ఆ చిన్నారి డాక్టర్ కలను సాకారం చేసుకునేందుకు ఏ కాలేజీలో చేరాలి? ఏ కోర్సు చేయాలి? శిక్షణ ఎక్కడ తీసుకోవాలి? ఇలా ప్రతి విషయంలోనూ మార్గదర్శి చేయిపట్టి నడిపించే ఓ విశిష్ట కార్యక్రమం పీ4 అని వివరించారు. ఇప్పుడు మార్గదర్శులు అందించే సహాయసహకారాలు ఆసరాగా మరో నాలుగైదేళ్లలో బంగారు కుటుంబాలు కూడా మార్గదర్శులుగా ఎదగాలి.. అదే ఈ మిషన్ లక్ష్యమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మార్గదర్శులు అందించే ప్రతి రూపాయి, ప్రతి సాయం అత్యంత పారదర్శకతతో మార్గదర్శులకు వెళ్తుందని, ఈ రోజు ముప్పాళ్లలో జరిగిన కార్యక్రమమే ఇందుకు నిదర్శనమని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఓ గొప్ప కార్యక్రమంలో భాగస్వాములవుతున్న మార్గదర్శకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

**గొప్ప విజనరీ మన ముఖ్యమంత్రి: ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య**

గొప్ప దార్శనికత ఉన్న ముఖ్యమంత్రిగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉందని, మనం రేపటి గురించి ఆలోచిస్తే ఆయన 20 సంవత్సరాల తర్వాత గురించి కూడా ఆలోచిస్తారని నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ముప్పాళ్లలో జరిగిన మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి పాల్గొన్నారని.. బంగారు కుటుంబాలను, మార్గదర్శులను ఒకేవేదికపైకి తీసుకొచ్చారన్నారు. అప్పటి నుంచి నిరంతరం కుటుంబాల స్థితిగతులను తెలుసుకొని మార్గదర్శులతో అనుసంధానించి, వారు ఆర్థికంగా, తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు జరిగిన కార్యక్ర మంలో పాల్గొనడం చాలా సంతోషానిస్తోందన్నారు. కలెక్టర్ గారి సారథ్యంలో పీ4 కార్యక్ర మం ఇలా ముందుకెళ్తుండటం చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. బంగారు కుటుంబాలకు మార్గద ర్శుల ద్వారా సాయం అందించే కార్యక్రమం రాష్ట్రంలోనే తొలిసారిగా ముప్పాళ్లలో జరిగి నందు కు చాలా ఆనందంగా ఉందని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఇందుకు గౌరవ ముఖ్యమంత్రికి, జిల్లా అధికార యంత్రాంగానికి, మార్గదర్శులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు - కంది వరుణ్ కుమార్ యాదవ్



**కర్నూలు,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో యాదవ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు యాదవ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కంది వరుణ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం యాదవ చైతన్య వేదిక జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి జ్యోతిష్య యాదవ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కంది వరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2024- 25 విద్యా సంవత్సరంలో పది, ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యాదవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యనభ్యసించి పదవ తరగతి ఫలితాల్లో 450 మార్కుల పైన సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యనభ్యసించి 800కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన విద్యార్థులు తమ ఆధార్, మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను మే 20వ తేదీ లోగా యాదవ చైతన్య వేదిక కార్యాలయం, షాప్ నెంబర్ 224, సెకండ్ ఫ్లోర్ జగదీష్ మాల్, బిర్లా కాంపౌండ్, కర్నూలు కార్యాలయంలో అందజేయాలని కోరారు. ప్రతిభా పురస్కారాలను మే 25వ తేదీన ముత్తుకూరు గౌడప్ప, గోసాయి వెంకన్న ప్రాంగణం (జిల్లా పరిషత్ సమావేశ కార్యాలయం, z.p hall రాజ్ విహార్,కర్నూలు) లో అందజేయనున్నారని నిర్వాహకులు తెలిపారు. ప్రతిభా పురస్కారాలను అందజేసేందుకు యాదవ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ తో పాటు, వివిధ కార్పొరేషన్లకు చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన చైర్మన్లు రానున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు జ్యోతిష్య యాదవ్ 9652187025, మహేష్ యాదవ్ 9494194102,మధుయాదవ్ నందికొట్కూరు 9963323039, రమేష్ యాదవ్ 8106150744, శ్రీను యాదవ్ (ఎన్.ఎస్.యు.)89199351311, ఈశ్వర్ యాదవ్ 9493388706, శివకృష్ణ యాదవ్ 9000918712, వేణు యాదవ్ 852309780 లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని ప్రతి యాదవ సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జోహారపురం వెంకట రాముడు యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గిరి యాదవ్, వెంకట రాముడు యాదవ్, ఈశ్వర్ యాదవ్, రమణ యాదవ్, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

● మెరుగైన వైద్యం కోసం రూ.2.5 లక్షల ఎల్ వో సి మంజూరు



**ఆగిరపల్లి,ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** ఏ ఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదు కొలుసు పార్థసారధి. అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామానికి చెందిన కె.రంగమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం ఆర్థికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రివర్యులు కొలుసు పార్థసారధి దృష్టికి తీసుకురాగా కేవలం 24 గంటల్లో చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2.5 లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఒక్క రోజులో 2.5లక్షల సహాయం అందించిన మంత్రికి జీవితాంతం ఋణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం నాయకులు చిట్టినేని శివరామకృష్ణ, నక్కనబోయిన వేణు, జలసూత్రం వంశీ, ఆరేపల్లి శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళలకు జాతీయ కమిషన్ అండగా నిలుస్తుంది

● హక్కులు చట్టాలపై సదస్సుల ద్వారా అవగాహన కల్పించాలి ● మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య లక్ష్యం ● 30 కేసులకు పైగా పరిష్కారం ● జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ విజయ రహత్కాం






**హైదరాబాద్, ఏప్రిల్ 29 (వార్తాప్రభ) :** బాధిత మహిళలకు మహిళా కమిషన్ అండగా నిలుస్తుందని జాతీయ మహిళా కమిషన్ చైర్ పర్సన్ విజయ రహత్కర్ అన్నారు. టూరిజం ప్లాజా సమగం హాల్ లో ఏర్పాటు చేసిన మహిళా జన్ సున్వాయి( బహిరంగ విచారణ) లో ఆమే పాల్గొని కేసులు పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ లో కమిషన్ మొదటగా ఏర్పాటు చేసి మహిళా బాధితుల నుండి 60 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నదే ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. కమిషన్ దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి బాధిత మహిళల నుండి వేల సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయని తెలిపారు. కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలు పడుతున్న బాధలు, కష్టాలు బాధితుల యొక్క సమస్యల సత్వరం పరిష్కరించటం కోసం కమిషన్ నేరుగా బాధితుల వద్దకే రావటం జరుగుతుందని ఆమె తెలిపారు. కమిషన్ కు మహిళల గృహహింస కేసులు, సైబర్ నేరాలు,ఆన్లైన్ హారాష్మెంట్ కేసులు, చైల్డ్ కస్టడీ కేసులు, లైంగిక వేధింపులు, అత్యాచారాలు మరికొన్ని ఇతర కేసులు కూడా కమిషన్ దృష్టికి వచ్చాయని తెలిపారు. కమిషన్ పరిధిలో ఉన్న హైదరాబాద్ పరిధి లో 2022 నుండి 2024 ఉన్నటువంటి కేసులలో సత్వరమే 30 కేసులను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయటం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ఎక్కడ కూడా అశ్రద్ధ, నిర్లక్ష్యం చూపకుండా మహిళా కేసులను వేగవంతంగా పరిష్కరించాలని ఆమె అధికారులకు ఆదేశించారు. అన్ని రాష్ట్రాలలో నెలలో నెలకు నాలుగు సార్లు కమిషన్ బాధిత మహిళల వద్దకు వెళ్లి సత్వర న్యాయం చేసి అండగా నిలుస్తున్నామని అన్నారు. పెండింగ్ కేసుల అంశాలను నివేదిక రూపంలో సత్వరమే అందించాలని పోలీస్ అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ శారద నేరెళ్ల, మహిళా సంక్షేమ శాఖ సంచాలకులు క్రాంతి వెస్లీ, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ క్రైమ్స్ విశ్వ ప్రసాద్, అదనపు కలెక్టర్ జి. ముకుంద రెడ్డి,డిసిపి లావణ్య, జిల్లా మహిళా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు, వయోవృద్ధుల శాఖ అధికారి రాజేందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆశన్న వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాలు, బాధిత మహిళా కుటుంబాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188